ఊరి మోటరైనా.. గాలి మోటరైనా.. నాకొకటే



బీడీ తాగడం నా హక్కు..

2


# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

గుంటూరు - ఆదివారం 30 మార్చి 2025 | సంపుటి:9 | సంచిక:94 | పేజీలు:8+4 | వెల: రూ.5

GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA| HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM |


హిజ్రాల కోసం ప్రత్యేక మరుగుదొడ్లు




దేశంలోనే తొలిసారిగా బెంగళూరులో ప్రారంభం

2



## తెలుగువారు ఉన్నంత వరకు తెదేపా ఉంటుంది

**అమరావతి:** ఒక మహనీయుడి విజన్ తెలుగు దేశం పార్టీ అని ఏపీ సీఎం, తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఆదర్శం కోసం పుట్టిన పార్టీ తమదని పేర్కొన్నారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో పార్టీ 43వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని చంద్రబాబు మాట్లాడారు.

''పార్టీ పెట్టి 9 నెలల్లో అధికారం దక్కించుకున్న ఏకైక పార్టీ తెదేపా. పేదల సంక్షేమానికి నాంది పలికిన మహానుభావుడు ఎన్టీఆర్. పార్టీకి మనమంతా వారసులం మాత్రమే.. పెత్తందారులం కాదు. నేను కూడా పార్టీకి అధ్యక్షుణ్ని.. టీమ్ లీడర్ను మాత్రమే. ప్రతి కార్యకర్తకు న్యాయం చేయాలి. తెలుగువారు ఉన్నంత వరకు పార్టీ ఉంటుంది. పార్టీని లేకుండా చేయాలని చాలా మంది ప్రయత్నించారు. అలాంటి వారు కాలగర్భంలో కలిసిపోయారు. తెదేపాను ఏమీ చేయలేకపోయారు. ముహూర్త బలం చాలా గొప్పది. పార్టీ సంకల్ప బలం కూడా చాల గొప్పది. చరిత్రలో తెదేపా నాటి స్వర్ణ యుగం అని చెప్పుకొనే రోజులు శాశ్వతంగా వస్తాయి. 43 ఏళ్లు ఎన్నో సంక్షోభాలు వచ్చాయి.. అవకాశంగా తీసుకుని విజయాలు సాధిస్తున్నాం. పార్టీనే ప్రాణంగా బతికే పసుపు సైన్యానికి మనస్ఫూర్తిగా పాదాభివందనం చేస్తున్నా'' అని చంద్రబాబు అన్నారు.

**రెడ్ బుక్ పేరు వింటేనే కొందరికి గుండెపోటు..: లోకేశ్**

పార్టీలో సంస్కరణలపై తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీలో సంస్కరణలు తనతోనే మొదలు కావాలని

...మిగతా 2లో

### ఎక్కడా లేని సమస్యలు తిరువూరులోనే ఎందుకు?: సీఎం అసహనం

**అమరావతి:** తిరువూరు తెదేపా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ తీరుపై పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వివాదాలకు కారణమైన ఎమ్మెల్యే వైఖరిపై పార్టీ నేతలతో మాట్లాడారు. తిరువూరులో నెలకొన్న తాజా పరిస్థితులను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ కేశినేని చిన్ని, జిల్లా అధ్యక్షుడు రఘురాం.. ముఖ్యమంత్రికి వివరించారు.

తిరువూరులో తరచూ వివాదాలు తలెత్తడంపై సీఎం అసహనం వ్యక్తం చేశారు. ఎక్కడా లేని సమస్యలు తిరువూరులోనే ఎందుకు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఈ వివాదంపై విస్తృత స్థాయిలో సమాచారం సేకరించి, కార్యకర్తలతో మాట్లాడిన తర్వాత సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకొనే అవకాశం ఉన్నట్లు సమాచారం. కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా ఎవరైనా పనిచేయాలని చంద్రబాబు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. తిరువూరు పంచాయితీ మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయానికి చేరిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తిరువూరు తెదేపా కార్యకర్తలు భారీ సంఖ్యలో ఇవాళ పార్టీ కార్యాలయానికి తరలివచ్చారు. డౌన్ డౌన్ కొలికపూడి.. తిరువూరుకు కొలికపూడి వద్దు.. అంటూ పార్టీ కార్యాలయంలో నినాదాలు చేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కార్యకర్తలను సముదాయించారు. తిరువూరు ముఖ్య నేతలతో పల్లా మాట్లాడారు. ''ప్రతి ఒక్కరికీ పార్టీయే సుప్రీమ్. అధిష్ఠానం నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలు ఉల్లంఘించి.. గీత దాటితే ఎవరిపైనైనా క్రమశిక్షణ చర్యలు తప్పవు.




### 3 నుంచి ఇంటర్ వ్యాల్యూయేషన్



**అమరావతి:** ఏప్రిల్ 3 నుంచి 9 వరకు పదో తరగతి, 3 నుంచి 7 వరకు సార్వత్రిక విద్యాపీఠం పది, ఇంటర్మీడియట్ పరీక్షా పత్రాల మూల్యాంకనం నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లా కేంద్రాల్లో మూల్యాంకన కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. సహాయ ఎగ్జామినర్స్ ప్రతి రోజు 40 జవాబు పత్రాలను దిద్దాల్సి ఉంటుంది. మూల్యాంకనం చేసిన పత్రాల పునఃపరిశీలనలో మార్కులు తేడాలు వస్తే సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలతోపాటు జరిమానా విధిస్తారు. కేంద్రాల్లో సెల్ఫోన్ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ శ్రీనివాసులరెడ్డి ఆదేశించారు.

### తెలుగుదేశం పార్టీ మాకు కన్నతల్లి వంటిది

కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడు



**ఢిల్లీ:** తెదేపా ఆవిర్భావ వేడుకలు ఢిల్లీలో ఘనంగా జరిగాయి. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు నివాసంలో జరిగిన ఈ వేడుకలకు తెదేపా ఎంపీలు

...మిగతా 2లో

### తెదేపా ఆవిర్భావ దినోత్సవం.. ఎన్టీఆర్ విగ్రహానికి చంద్రబాబు, లోకేశ్ నివాళి

**మంగళగిరి:** ఎన్టీఆర్ భవన్లో ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. వేడుకలకు పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఎగురవేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి చంద్రబాబు, నారా లోకేశ్, పార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నివాళి అర్పించారు. పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు అంతా కష్టపడాలన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణంలో చంద్రబాబు, లోకేశ్ వెంట ఉండాలని చెప్పారు. తన ప్రాణం ఉన్నంతవరకు చంద్రబాబు అడుగుజాడల్లో నడుస్తానన్నారు.



### హీటెక్కిన ఆంధ్రప్రదేశ్.. 150కి పైగా మండలాల్లో 40 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

**విజయవాడ:** వడగాలుల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు ఠారెత్తాయి. కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో సగటున 40 డిగ్రీలకు చేరాయి. సాధారణం కంటే 4 డిగ్రీల వరకూ ఎక్కువ ఉష్ణోగ్రతలు

...మిగతా 2లో





### తెదేపా కేంద్ర కార్యాలయానికి చేరిన తిరువూరు పంచాయితీ

**అమరావతి:** తిరువూరు పంచాయితీ మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయానికి చేరింది. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తిరువూరు తెదేపా కార్యకర్తలు భారీ సంఖ్యలో పార్టీ కార్యాలయానికి తరలివచ్చారు. డౌన్ డౌన్ కొలికపూడి.. తిరువూరుకు కొలికపూడి వద్దు.. అంటూ పార్టీ కార్యాలయంలో నినాదాలు చేశారు. అక్కడికి చేరుకున్న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కార్యకర్తలను సముదాయించారు. ఈ సందర్భంగా తిరువూరు ముఖ్య నేతలతో పల్లా భేటీ అయ్యారు.

...మిగతా 2లో

### జలియన్వాలా బాగ్ మారణకాండపై భారత్కు క్షమాపణలు చెబుదాం

ఇంగ్లండ్ పార్లమెంట్లో కన్జర్వేటివ్ పార్టీ ఎంపీ బాబ్ బ్లాక్మన్ డిమాండ్

**లండన్, మార్చి 29:** శతాబ్దం క్రితం భారత్ లో చోటుచేసుకున్న జలియన్ వాలాబాగ్ దురంతాన్ని ఇప్పటికీ మర్చిపోలేం. భారతీయులపై నాటి బ్రిటిష్ పాలకులు జరిపిన మారణకాండను ఆ దేశ ఎంపీ బాబ్ బ్లాక్మన్ యూకే పార్లమెంట్లో గుర్తుచేశారు. 1919 ఏప్రిల్ 13న జరిగిన ఆ దారుణ ఘటనను పార్లమెంటులో లేవనెత్తిన విపక్ష కన్జర్వేటివ్ పార్టీ ఎంపీ భారత ప్రభుత్వానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ రోజు జరిగిన కాల్పుల్లో వేలాది మంది అమాయక పౌరులు చనిపోయారని, పలువురు గాయపడ్డారని ఎంపీ విచారం వ్యక్తంచేశారు. 1919 ఏప్రిల్ 13న జలియన్ వాలాబాగ్ వద్ద శాంతియుతంగా సమావేశమైన అమాయక పౌరులపై కాల్పులు జరపాలని జనరల్ డయ్యర్

...మిగతా 2లో



## సుక్మా జిల్లాలో తుపాకుల మోత

ఉపంపల్లి అడవుల్లో భారీ ఎన్కౌంటర్

- 17 మంది మావోయిస్టుల మృతి
- మృతులలో 11 మంది మహిళా మావోయిస్టులు
- నలుగురు జవాన్లకు గాయాలు
- మృత దేహాలను స్వాధీనం చేసుకున్న భద్రతా బలగాలు
- ఈ ఏడాది 117 కు చేరిన మృతుల సంఖ్య



2

## భూవిలయం.. 1644 దాటిన మరణాలు



2400 మందికి తీవ్ర గాయాలు

శిథిలాలు తొలగిస్తున్నకొద్దీ బయటపడుతున్న మృత దేహాలు

మయన్మార్ విపత్తులో మృతుల సంఖ్య 10,000 దాటే అవకాశముందని అమెరికా ఏజెన్సీ అంచనా

గుండెలను పిండేస్తున్న ఈ విషయం

రోడ్లు, వంతెనలు దెబ్బతిని సహాయక చర్యలకు ఆటంకం

ఆపరేషన్ బ్రహ్మతో భారత్ ఆపన్నహస్తం

**ఢిల్లీ, మార్చి 29:** మయన్మార్లో సంభవించిన భూకంపం కారణంగా మరణించిన వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇప్పటివరకు 1644 మంది మృతి చెందినట్లు స్థానిక సైనిక ప్రభుత్వం ప్రకటించింది. మరో 2400 మంది గాయపడినట్లు తెలిపింది. భారీ సంఖ్యలో నివాస సముదాయాలు కూలిపోవడంతో మృతుల సంఖ్య మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. అయితే, మృతుల సంఖ్య 10వేలు దాటే అవకాశం ఉందని అమెరికా ఏజెన్సీ అంచనా వేసింది. థాయ్లాండ్ రాజధాని బ్యాంకాక్లో తొమ్మిది మంది చనిపోగా.. ఆస్తి నష్టం భారీగా సంభవించినట్లు తెలుస్తోంది. భూకంపంతో కుదేలైన మయన్మార్కు సాయం చేసేందుకు భారత్ సహా అనేక దేశాలు ముందుకు వస్తున్నాయి. అయితే, రోడ్లు, వంతెనలు దెబ్బతినడం సహాయక సిబ్బంది ఆయా ప్రాంతాలకు వెళ్లడం ఇబ్బందికరంగా మారుతోంది. మరోవైపు సహాయక చర్యలు కొనసాగుతున్న కొద్దీ శిథిలాల కింద మృతదేహాలు లభ్యమవుతూనే ఉన్నాయి. గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలిస్తున్నప్పటికీ సరైన వైద్య సదుపాయాలు లేకపోవడంతో బాధితులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

...మిగతా 2లో



### మయన్మార్కు భారత్ చేయూత.. 40 టన్నుల ఆహార పదార్థాలు సామగ్రి అందజేత

సహాయక చర్యల్లో పాల్గొనడానికి 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది తరలింపు

రెస్క్యూ డాగ్స్, నౌకల ద్వారా కూడా ఆపత్సేవలు



**ఢిల్లీ, మార్చి 29:** శుక్రవారం సంభవించిన భూకంపాలతో అతలాకుతలమైన మయన్మార్ కు ఆపన్న హస్తం అందిస్తామని ప్రధాని మోడీ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆ

...మిగతా 2లో



# చంద్రబాబు సీఎం కావాలని.. ఐదేళ్లపాటు పాదరక్షల్లేకుండా దీక్ష

**దగదర్తి:** చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యేదాకా పాదరక్షలు వేసుకోనంటూ శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా దగదర్తి మండలం కాట్రాయపాడు మాజీ సర్పంచి సుధాకర్ చేపట్టిన దీక్ష ఐదేళ్ల అనంతరం శుక్రవారం ముగిసింది. 2019 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కౌంటింగ్ ఏజెంటుగా తెదేపా నాయకుడు సుధాకర్ వెళ్లారు. అప్పుడు పార్టీ ఓటమితో ప్రత్యర్థి వర్గాలు ఇక తెదేపా 30 ఏళ్లపాటు అధికారంలోకి వచ్చే అవకాశం లేదంటూ చేసిన ప్రకటనలకు మనస్తాపానికి గురయ్యారు. రాష్ట్రంలో తెదేపా అధికారంలోకి వచ్చి సీఎంగా చంద్రబాబు పదవి చేపట్టేవరకు పాదరక్షలు ధరించనని ప్రతినబూనారు. ఐదేళ్లపాటు చెప్పులు వేసుకోకుండా దీక్ష కొనసాగించారు. 2024 ఎన్నికల్లో తెదేపా గెలిచి.. చంద్రబాబు ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. కావలి ఎమ్మెల్యేగా డి.వి.కృష్ణారెడ్డి భారీ ఆధిక్యంతో నెగ్గారు.

ఈ సందర్భంగా ఇటీవల స్వగ్రామం నుంచి సుధాకర్ తిరుమల వరకు చెప్పుల్లేకుండానే పాదయాత్ర చేశారు. ఆ సమయంలో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి కాట్రాయపాడుకు వెళ్లి ఆయనకు వీడ్కోలు పలికారు. యాత్ర ముగిసిన తరువాత తిరుపతిలో పాదరక్షలు బహూకరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. సుధాకర్ మాత్రం.. కాట్రాయపాడులో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ.. ప్రజల సమక్షంలోనే తనకు పాదరక్షలు బహూకరించాలని కోరారు. ఆ మేరకు శుక్రవారం కాట్రాయపాడులో రూ.24లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంటు రహదారిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రజల సమక్షంలో ఆయనకు పాదరక్షలు అందించారు. సుధాకర్ అభిమానానికి మరో రూ.27లక్షలతో సిమెంటు రహదారిని మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్చౌదరి తదితర నేతలు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ మాకు కన్నతల్లి వంటిది

(మొదటి పేజీ తరువాయి)

హాజరయ్యారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ..'' ఎలాంటి కష్టాలు వచ్చినా తెదేపా ఎదుర్కొని నిలబడింది. దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. చంద్రబాబు నాయకత్వంలో కలసికట్టుగా ముందుకెళ్తున్నాం. బడుగు, బలహీన వర్గాలను ఆదుకుంటున్న పార్టీ తెదేపా. ఈ పార్టీ మాకు కన్న తల్లి వంటిది. తెలుగు వాళ్లు ఎక్కడున్నా పార్టీ అక్కున చేర్చుకుంటుంది'' అని అన్నారు.

## తెలుగువారు ఉన్నంత వరకు తెదేపా ఉంటుంది: చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన అన్నారు. మూడు సార్లు ఒకే పదవిలో ఉన్న వారు ఆ తర్వాతి స్థాయికి వెళ్లాలి లేదా బ్రేక్ తీసుకోవాలన్నారు. నాలుగు సార్లు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న తన నుంచే ఈ సంస్కరణ ప్రారంభించాలని ప్రతిపాదిస్తున్నానన్నారు. గ్రామస్థాయి నాయకులు రాష్ట్ర నేతలుగా ఎదిగి పొలిట్ బ్యూరోలోకి అడుగుపెట్టాలని ఆకాంక్షించారు. యువతకు రెక్కలు వచ్చి రాజకీయాల్లోకి రావాలని లోకేశ్ పిలుపునిచ్చారు. సీనియర్లు, జూనియర్లకు సమ ప్రాధాన్యం ఇస్తామన్న ఆయన.. పని చేసే వారికి మాత్రమే ప్రమోషన్లు ఉంటాయని వెల్లడించారు. పార్టీలో యువరక్తం నింపేందుకు ప్రతి ఒక్కరి సహకారం కావాలని కోరారు. తాను ఎక్కడ మాట్లాడుతున్నా రెడ్ బుక్ ప్రస్తావన వస్తోందన్న ఆయన.. రెడ్ బుక్ పేరు వింటేనే కొందరికి గుండెపోటు వస్తోంది, ఇంకొందరు బాత్రూమ్లో జారిపడతున్నారని విమర్శించారు. ఇగోలు, అధికార గర్వం పక్కన పెట్టి అంతా కలసికట్టుగా పనిచేద్దామని లోకేశ్ పిలుపునిచ్చారు.

## తెదేపా కేంద్ర కార్యాలయానికి చేరిన తిరువూరు పంచాయితీ

(మొదటి పేజీ తరువాయి)

''ప్రతి ఒక్కరికీ పార్టీయే సుప్రీమ్. అధిష్ఠానం నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలు ఉల్లంఘించి.. గీత దాటితే ఎవరిపైనైనా క్రమశిక్షణ చర్యలు తప్పవు. ఎంతటివారిపైనైనా చర్యలు తీసుకునేందుకు వెనకాడబోయేది లేదు'' అని పల్లా హెచ్చరించారు. కార్యకర్తల అభిప్రాయాలను పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకెళ్తానని పల్లా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు.

తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ వ్యవహారశైలిపై తెదేపా అధిష్ఠానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. '48 గంటల్లో ఏఎంసీ మాజీ ఛైర్మన్ రమేశ్రెడ్డిపై చర్యలు తీసుకోకపోతే తాను పార్టీకి రాజీనామా చేస్తా' అని కొలికపూడి అల్టిమేటం జారీ చేయడాన్ని అధినాయకత్వం తీవ్రంగా పరిగణించింది. గత 10 నెలలుగా తిరువూరులో చోటుచేసుకున్న ఘటనలు, క్షేత్రస్థాయి పరిస్థితులు, కొలికపూడి వ్యవహారశైలిపై నివేదిక ఇవ్వాల్సిందిగా మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా తెదేపా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, ఎంపీ కేశినేని శివనాథ్, పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త మంతెన సత్యనారాయణరాజుల్ని అధిష్ఠానం ఆదేశించింది.

తిరువూరులో జరుగుతున్న వ్యవహారాలు, పార్టీ శ్రేణుల అభిప్రాయాలు, కొలికపూడిపై వస్తున్న ఆరోపణలు, తరచూ వివాదాల్లో చిక్కుకుంటున్న ఆయన తీరుపై పార్టీ ఇప్పటికే వివిధ మార్గాల ద్వారా నివేదిక తీసుకున్నట్లు సమాచారం. ఈ ముగ్గురు సభ్యుల కమిటీ నివేదిక వచ్చాక తదుపరి చర్యలు తీసుకోనున్నారు. గతంలోనూ పలు సందర్భాల్లో కొలికపూడి తీరు వివాదాస్పదంగా మారింది. ఇప్పటికే రెండుసార్లు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో క్రమశిక్షణ సంఘం ముందు ఆయన హాజరై వివరణలు ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటానని, అన్ని వర్గాల్నీ సమన్వయం చేసుకుంటానని తెలియజేశారు. కానీ, ఆయన తీరులో మార్పు రాకపోవడంపై పార్టీ పెద్దలు పెదవి విరుస్తున్నారు.

## జలియన్‌వాలా బాగ్ మారణకాండపై భారత్‌కు క్షమాపణలు చెబుదాం

(మొదటి పేజీ తరువాయి)

బ్రిటిష్ బలగాలను ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు బలగాలు తమవద్ద బుల్లెట్లు పూర్తయ్యేవరకు కాల్పులు జరిపారు. ఆ మారణహోమంలో 1500 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 1200 మంది గాయపడ్డారు. జనరల్ డయ్యర్ చర్య బ్రిటిష్ సామ్రాజ్యంపై మాయని మచ్చగా మిగిలిపోయింది. 2019లో అప్పటి యూకే ప్రధాని థెరిసా మే ఈ ఘటనను ఓ మచ్చగా అభివర్ణించారు. ''నాడు చేసిన తప్పును అంగీకరించి భారత ప్రజలకు బ్రిటన్ అధికారికంగా క్షమాపణలు చెప్పాలి'' అని ఎంపీ బాబ్ బ్లాక్‌మన్ డిమాండ్ చేశారు.

**అత్యంత దుర్మార్గమైన చర్య.. జలియన్ వాలాబాగ్ ఉదంతం..**

1919లో రౌలత్ చట్ట వ్యతిరేక సత్యాగ్రహయోధులను కఠినంగా అణచివేయాలని నాటి బ్రిటన్ ప్రభుత్వం నిశ్చయించుకుంది. పంజాబ్‌లో ప్రసిద్ధ నాయకులు డాక్టర్ సత్యపాల్, సైఫుద్దీన్ కిచ్లూలను ప్రభుత్వం నిర్బంధించింది. ఈ వార్తతో ప్రజలు పెద్దఎత్తున నిరసనలకు దిగారు. దాంతో ప్రభుత్వం అమృతసర్లో మార్షల్ లా విధించింది. నగరంలో పరిస్థితిని అదుపులోకి తెచ్చే బాధ్యతను జనరల్ డయ్యర్ కు ఇచ్చింది. ఈ క్రమంలోనే ఏప్రిల్ 13న వైశాఖీ పర్వదినాన్ని పురస్కరించుకుని అమృతసర్లోని వాలాబాగ్ మైదానంలో నిరసన సభకు, అలాగే వైశాఖీ వేడుకల కోసం గ్రామీణులు, పట్టణ వాసులు సమావేశమయ్యారు. ఈ సమావేశానికి అనుమతి లేదంటూ నిషేధాజ్ఞలు జారీ చేసిన జనరల్ డయ్యర్ సాయుధ దళం.. మైదానాన్ని చుట్టుముట్టింది. ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా జన సమూహంపై తూటాల వర్షం కురిపించింది. దీంతో మైదానం శవాల దిబ్బలా మారిపోయింది.

## 150కి పైగా మండలాల్లో 40 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

(మొదటి పేజీ తరువాయి)

నమోదు అవుతున్నట్టు ఐఎండీ వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 150కి పైగా మండలాల్లో 40 డిగ్రీలు దాటి ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి.

**ప్రకాశం జిల్లా కొమరోలు, నంద్యాల, కమలాపురంలో అత్యధికంగా 42.5 డిగ్రీల మేర ఉష్ణోగ్రత**

**ఎస్ కోట, అనకాపల్లి, అన్నమయ్య జిల్లా రుద్రవరంలో 42 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు**

**కర్నూలు జిల్లా కోసిగి, శ్రీకాకుళం జిల్లా మిళియాపుట్టు, సత్యసాయి జిల్లా తాడిమర్రి, సబ్బవరం, వీరఘట్టంలో 41 డిగ్రీలు**

**అనంతపురం జిల్లా గుంతకల్లు, తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం, తిరుపతి, నెల్లూరులో 40 డిగ్రీలు**

**చిత్తూరు, కృష్ణా జిల్లా మచిలీపట్నం, పల్నాడు జిల్లా నరసరావుపేట, ఏలూరు తదితర ప్రాంతాల్లో 40 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు**

## ఓట్ల కోసం అన్నీ ఫ్రీ అంటున్నారు: మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**విజయవాడ:** అప్పులు తీర్చే మార్గాలు చూపకపోతే కొత్తగా అప్పులు ఇవ్వని పరిస్థితి రావాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. ప్రాముఖ్యత, సవాళ్లు, ప్రభావంపై విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

''అన్నీ ఫ్రీ.. ఫ్రీ.. అంటూ ఓట్ల కోసం జనాన్ని ఆకట్టుకుంటున్నారు. జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితికి తెలుగు రాష్ట్రాలను తెచ్చారు. అప్పులు అనేవి ఫ్రీగా రావనే వాస్తవాన్ని పాలకులు గుర్తించాలి. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి మరీ అప్పులు తీసుకొస్తున్నారు. పరిధికి మించి అప్పులు చేస్తే.. అప్పులు కూడా పుట్టని స్థితికి వస్తారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూసి అప్పులు చేసే విధానం రావాలి. ఏపీ, తెలంగాణ నేతలు పరిస్థితులు గమనించాలి. ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టులపై పాలకులు దృష్టి పెట్టాలి. భావితరాల గురించి ఆలోచించాలి. విద్య, వైద్యం తప్ప మరేదీ ఫ్రీగా ఇవ్వకూడదు. మన భవిష్యత్తుకు మనమే ఓటు వేస్తున్నామనే విషయాన్ని ప్రజలు గమనించాలి'' అని వెంకయ్యనాయుడు అన్నారు.

## ఊరి మోటరైనా.. గాలి మోటరైనా.. నాకొకటే

**సూరత్, మార్చి 29 :** సూరత్- కోల్‌కతా విమానంలో ఓ ప్రయాణికుడు బీడీ తాగుతూ పట్టుబడ్డాడు. గురువారం విమానంలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో టేకాఫ్ ఆలస్యం అయ్యింది. దీంతో ప్రయాణికులు అందులోనే కూచుని వెయిట్ చేస్తున్నారు. ఈ సమయంలో విమానంలోని వాష్ రూమ్ నుంచి పొగ, వాసన రావడాన్ని సిబ్బంది గమనించారు. తనిఖీలు చేయగా.. కోల్‌కతాకు చెందిన అశోక్ బిశ్వాస్ బీడీ తాగినట్లు గుర్తించి విమానం నుంచి దింపేశారు. దీంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. భద్రతా అధికారుల కళ్లుగప్పి ప్రయాణికుడు నిషేధిత వస్తువులను విమానంలోకి ఎలా తీసుకువచ్చాడనే విషయంపై దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఇతర ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు కలిగించే అగ్గిపెట్టె వంటి వస్తువులను తీసుకువచ్చినందుకు అతడిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ప్రకటించారు.

## తెలంగాణ ప్రజలకు కేసీఆర్ ఉగాది శుభాకాంక్షలు

**హైదరాబాద్, మనం ప్రతినిధిః** ఉగాది పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలియజేశారు. రైతన్నలు తమ వ్యవసాయ పనులను ఉగాది నుండి కొత్తగా ప్రారంభిస్తారని, వ్యవసాయ నామ సంవత్సరంగా ఉగాది నిలుస్తుందన్నారు. ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబంధాలలో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు, ఉగాది గొప్ప పర్వదినం అని కేసీఆర్ అన్నారు. ప్రజల శ్రామిక సాంస్కృతిక జీవనంలో, ఆది పండుగగా ఉగాదికి ప్రత్యేక స్థానం ఉన్నదన్నారు. చెట్లు పచ్చగా చిగురిస్తూ, ప్రకృతి మాత నూతనోత్సాహాన్ని సంతరించుకుంటుందని, అదే నూతనోత్సాహం ప్రజల జీవితాల్లో నిండాలని కేసీఆర్ కోరుకున్నారు. రైతన్నలు, సబ్బండ వర్గాల సంక్షేమం దిశగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్యాచరణ చేపట్టి, ప్రజల జీవితాల్లో మరింతగా గుణాత్మక మార్పును తీసుకురావాలని ఆశించారు. అప్పుడే విశ్వావసునామ నూతన సంవత్సరానికి సంపూర్ణత లభిస్తుందని కేసీఆర్ అన్నారు.

## హిజ్రాల కోసం ప్రత్యేక మరుగుదొడ్లు

**బెంగళూరుః** మంగళ ముఖుల (హిజ్రాల) కోసం దేశంలోనే తొలిసారి నిర్మించిన మరుగుదొడ్లను శుక్రవారం బెంగళూరులో ప్రారంభించారు. రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్- 3192, సులభ్ ఇంటర్నేషనల్ సహకారంతో మెజిస్టిక్ రాణా సమీపంలో దీన్ని నిర్మించారు. హిజ్రాలతో కలిసి రోటరీ ప్రతినిధులు కేపీ నాగేశ్, వి. శ్రీనివాసమూర్తి ఈ భవనాన్ని ప్రారంభించారు. వీటిలో స్వచ్ఛతను కాపాడేందుకు చర్యలు, చక్రాల కుర్చీలతో లోనికి ప్రవేశించే సదుపాయాలు కల్పించామని నిర్వాహకులు వివరించారు. అన్ని జిల్లా కేంద్రాల్లో దశలవారీగా ఇదే తరహాలో మరుగుదొడ్లను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రెండు సంస్థల ప్రతినిధులు తెలిపారు.

## 40 టన్నుల ఆహార పదార్థాలు, సామగ్రి అందజేత

(మొదటి పేజీ తరువాయి)

దేశానికి సహాయమందించేందుకు ప్రత్యేకంగా 'ఆపరేషన్ బ్రహ్మ' ప్రారంభమైంది. ఈ కార్యక్రమం కింద మయన్మార్కు 40 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. భారత వాయు సేనకు చెందిన ప్రత్యేక విమానం ఈ సామగ్రిని తరలించింది. ఆహారపదార్థాలతోపాటు.. బాధితుల తాత్కాలిక నివాసం కోసం టెంట్లు, స్లీపింగ్ బ్యాగ్స్, వాటర్ ప్యూరిఫయర్లు, సోలార్ ల్యాంప్స్, జనరేటర్లు, అత్యవసర వైద్య పరికరాలు ఈ సహాయక సామగ్రిలో ఉన్నట్లు సమాచారం. ఇదే విధంగా మయన్మార్‌లో ఆపన్న, సహాయక సేవలందించేటందుకు 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని భారత్ పంపించింది.

**నాలుగు నౌకలు కూడా..**

సహాయక సామగ్రి చేరవేతకు భారత నౌకాదళాన్ని రంగంలోకి దించాం. నాలుగు నౌకలను సిద్ధం చేయగా.. ఐఎన్ఎస్ సావిత్రి, ఐఎన్ఎస్ సాత్పురలు ఇప్పటికే బయల్దేరాయి. భూకంపంతో కుప్పకూలిన భవన శిథిలాల కింద చిక్కుకుపోయిన వారి జాడ గుర్తించేందుకు నాలుగు రెస్క్యూ శునకాలు కూడా సహాయక చర్యల్లో పాల్గొంటాయి. వీటికితోడు ఆగ్రా నుంచి 118 మందితో కూడిన బృందం అక్కడికి వెళుతుంది. క్షేత్రస్థాయి ఆసుపత్రిని ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించనుంది'' అని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలియజేశారు.

**ప్రధాని సంతాపం..**

మయన్మార్లోని పరిస్థితిపై స్పందించిన ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా ఆందోళన వ్యక్తంచేశారు. మృతులకు సంతాపం తెలిపారు. ''మయన్మార్ సీనియర్ జనరల్ మిన్ అంగ్ హ్లైంగ్తో ఈ విషయంపై మాట్లాడాను. అక్కడి పరిస్థితిని భారత్ ప్రభుత్వం తెలుసుకుంది. ఈ ఘటనపై విచారం వ్యక్తంచేస్తున్నాం. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. ఈ క్లిష్ట సమయంలో మయన్మార్కు భారత్ అండగా ఉంటుంది. మానవతా సాయం, సహాయక చర్యల్లో పాల్గొనేందుకు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని తరలించాం. బాధిత దేశానికి మేము అండగా ఉంటాం''

**మయన్మార్ భూకంప మృతులు.. భారతీయులెవరూ లేరు : కేంద్రం**

భూ విలయంతో మయన్మార్ లో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. మృతుల సంఖ్య వెయ్యి దాటినట్లు మయన్మార్ ప్రభుత్వం వెల్లడించింది. గాయపడిన వారి సంఖ్య 2వేలకు పైగా ఉన్నట్లు పేర్కొంది. అయితే, మరణించిన వారిలో భారతీయులు ఎవరూ లేరని భారత విదేశాంగశాఖ వెల్లడించింది. భూకంప బాధిత దేశానికి మానవతా సాయంలో భాగంగా అత్యవసర సామగ్రి, సహాయక సిబ్బందిని పంపిస్తున్నట్లు తెలిపింది.

## 1644 దాటిన మరణాలు

(మొదటి పేజీ తరువాయి)

**మయన్మార్లో విలయం.. కలవరపెడుతున్న 'ఆఫ్టర్ షాక్స్'!**

భూవిలయంతో వణికిపోయిన మయన్మార్ను తాజాగా మరిన్ని ప్రకంపనలు కలవరపెడుతున్నాయి. శుక్రవారం అత్యంత తీవ్రతతో పలుసార్లు కంపించగా.. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత 4.2 తీవ్రతతో భూమి కంపించినట్లు అధికారులు వెల్లడించారు. శనివారం కూడా ప్రకంపనలు వస్తున్నాయి. ఉదయం 11.53 సమయంలో 4.3తీవ్రతతో భూమి కంపించింది. మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత 3.8 తీవ్రతతో ఒకసారి, తాజాగా 2.50 గంటల సమయంలో 4.7 తీవ్రతతో మరోసారి ప్రకంపనలు వచ్చినట్లు భారత్లోని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ వెల్లడించింది. భూకంప బాధిత దేశాన్ని ఆదుకునేందుకు అంతర్జాతీయ సమాజం తమవంతు సాయాన్ని పంపిస్తున్న సమయంలో తాజా ప్రకంపనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి.





**పార్కులో ప్రసవం..**

భూకంపం నేపథ్యంలో పురిటి నొప్పులతో బాధ పడుతున్న ఓ మహిళకు వైద్యులు పార్కులో పురుడు పోశారు. బీఎన్హెచ్, కింగ్ చులాలాంగ్ కార్న్ మెమోరియల్ ఆస్పత్రుల్లోని రోగులను వైద్యులు దగ్గర్లోని పార్కుకి తరలించారు. ఈక్రమంలో ఓ మహిళకు పురిటి నొప్పులు వచ్చాయి. దాంతో ఆమెను స్ట్రెచర్‌పై పార్కులోకి తీసుకొచ్చి పార్క్ వద్ద డెలివరీ చేశారు.

## సుక్మా జిల్లాలో తుపాకుల మోత

**చర్ల, మార్చి 29 (మనం న్యూస్):** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో మరోమారు తుపాకుల మోత మోగింది. శనివారం ఉదయం ఉంపంపల్లి అటవీప్రాంతంలో భద్రతా బలగాలు- మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పులలో 17 మంది మావోయిస్టులు మృతి చెందగా వీరిలో 11 మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు. ఎదురు కాల్పులలో నలుగురు జవాన్లు సైతం గాయపడ్డారు. సుక్మా జిల్లా కేరళపాల్ పోలీస్ స్టేషన్ పరిదిలోని గోగుండ, నేండుం, ఉంపంపల్లి అటవీప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారనే నిఘా వర్గాల సమాచారంతో సుక్మా డిఆర్ జి, సిఆర్‌పిఎఫ్ 159 బెటాలియన్ బలగాలు సంయుక్తంగా కూంబింగ్ చేపట్టాయి. శనివారం ఉదయం 8 గంటల ప్రాంతంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఇరువర్గాల మధ్య మధ్యాహ్నం వరకు హోరాహోరీగా ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. అనంతరం సంఘటనా ప్రాంతంలో గాలించగా 17 మంది మావోయిస్టుల మృత దేహాలు లభ్యమయ్యాయి. వీరిలో 11 మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు. మృత దేహాలను స్వాధీన పరుచుకున్న భద్రతా బలగాలు వాటిని జిల్లా కేంద్రానికి తరలించారు. ఈ ఎదురు కాల్పులలో ముగ్గురు డీఅర్‌జి జవాన్లు, ఒక సీఆర్‌పీఎఫ్ జవాన్ గాయపడ్డారు. వీరిని హుటాహుటిన హెలికాప్టర్ ద్వారా జిల్లా కేంద్రానికి తరలించి వైద్య చికిత్సలు అందచేస్తున్నారు. మృతి చెందిన మావోయిస్టులలో ఏడుగురిని గుర్తించారు. మిగిలిన వారిని గుర్తించే పనిలో భద్రతా బలగాలు నిమగ్నమయ్యారు. మృతి చెందిన మావోయిస్టులలో పార్టీ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు, దర్బా డివిజన్ ఇన్‌చార్జ్ జగదీష్ అలియాస్ బుద్రాగా గుర్తించారు. ఇతడిపై రూ. 25 లక్షల రివార్డు ఉన్నట్లు బస్తర్ రేంజ్ ఐజిపి సుందర్ రాజ్, దంతెవాడ డిఐజి కమలోచన్ కస్యప్, సుక్మా జిల్లా ఎస్పి కిరణ్ చవాన్, సిఆర్‌పిఎఫ్ డిఐజి ఆనంద్ సింగ్ ధృవీకరించారు. జగదీష్ జీరామ్ ఘాట్ ఊచకోత సంఘటనతో పాటు 2023 సంవత్సరంలో సుక్మా జిల్లా అరన్‌పూర్ లో డీఆర్‌జీ బలగాల ఊచకోతలతో పాటు మరో అరడజను కేసులలో కీలక నిందితుడిగా ఉన్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. ఏసిఎం రోషన్ అలియాస్ భీమా పొడియం, డి ఏకేఎంఎస్ అద్యక్షుడు, ఏసిఎం సల్వం జోగి, డివిజన్ సిఎన్ఎం, ఏసిఎం మద్వి దేవే, దర్బా సెక్యూరిటీ టీం కమాండర్, ఏసిఎం దాసరి కొవాసి, దళ సభ్యుడు, ప్లాటూన్ మెడికల్ టీం ఇన్ చార్జ్ హిడ్మే లను గుర్తించారు. ఎన్ కౌంటర్ ప్రాంతం నుండి ఏకే 47, ఎస్ ఎల్ ఆర్, ఇన్సాస్ రైఫిల్స్, 303 రైఫిల్, రాకెట్ లాంచర్లు, బిజిఎల్ లాంచర్లు, భారీగా పేలుడు పదార్థాలు, నిత్యావసర సరుకులను భద్రతా బలగాలు స్వాదీనం చేసుకున్నామని ఐజిపి సుందర్ రాజ్ వెల్లడించారు. ఈ ఏడాది జనవరి నుండి నేటి వరకు 87 రోజులలో ఛత్తీస్ఘడ్ లో జరిగిన వివిధ ఎన్ కౌంటర్లలో మృతి చెందిన మావోయిస్టుల సంఖ్య 117 కు చేరుకుందని వివరించారు. ఈ ఏడాది సుక్మా జిల్లాలో జరిగిన ఎన్ కౌంటర్లలో 22 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు సుందర్ రాజ్ ప్రకటించారు.



## రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తుండు

- తెలంగాణ భవన్‌లో మీడియాతో బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్, మనం ప్రతినిధిః** జైల్లో ఉండాల్సిన వ్యక్తి.. ముఖ్యమంత్రిగా, హోంమంత్రిగా ఉన్నారని బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి రాజ్యాంగ వ్యవస్థలన్నింటినీ ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల హక్కులను కాపాడాల్సిన ముఖ్యమంత్రి వాటిని హరిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో రాక్షస, రాబందుల పాలన నడుస్తోందని అన్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో సభ లోపల, బయట గణాంకాలతో సహా రేవంత్ రెడ్డి తీరును ఎండగట్టి ప్రజల పక్షాన బీఆర్ఎస్ నిలబడిందని అన్నారు. బీఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతుకగా పోరాడటాన్ని ముఖ్యమంత్రి జీర్ణించుకోలేకపోతు న్నారని విమర్శించారు. సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిని రేవంత్ రెడ్డి లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆర్.ఎస్.పీ అన్నారు.

# ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తున్న చంద్రబాబు, లోకేష్

- **వెనుక బడిన వర్గాలకు అత్యధిక ప్రాధాన్యిస్తూ పార్టీ పరంగా ప్రభుత్వ పరంగా వాళ్లకు వెన్నుధన్నుగా నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీ**
- **టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్**

తిరుపతి, మార్చి 29 మనం న్యూస్ : తెలుగుజాతి గర్వించ దగ్గ ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీనేనని పార్లమెంట్ అధ్యక్షులు, యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ జి. నరసింహ యాదవ్ అన్నారు.

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తిరుపతి ఆటోనగర్ వద్ద గల తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ కార్యాలయం నందు పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫోటో కు పూలమాలవేసి, పార్టీ జెండాను నరసింహ యాదవ్ గారు ఆవిష్కరించి, కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూ 1982 కి పూర్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి తెలుగువారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉండేదని, పెత్తందారీ తనం ఎక్కువైందని, ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందకపోవడం వంటి విషయాలను గమనించిన నందమూరి తారక రామారావు ఆ సమయంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల కాలంలోనే రాష్ట్రమంతా పర్యటించి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చారని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ పుట్టుకే బడుగు బలహీన వర్గాల అందరికీ కూడు. గుడ్డ. ఉండటానికి ఇల్లు అందరికీ ఉండాలని ఆకాంతో



తెలుగుదేశం పార్టీ స్థాపించి రాష్ట్రంలో ఎంతోమంది గారిన వర్గాలను రాజకీయాలలో ఉన్నత స్థాయికి తీసుకువచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ ఆనాడు ఎన్టీ రామారావు ఈరోజు చంద్రబాబు గారికి సాధ్యమని చూపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని 43 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో అలుపెరగని పోరాటం చేస్తూ అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల కోసం ప్రజల క్షేమం కోసం పనిచేసే నాయకత్వం తెలుగుదేశం సొంతం అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు తిరుపతి విషయానికి వస్తే తెలుగు గంగ స్విమ్స్ హాస్పిటల్ బోర్డు హాస్పిటల్ మహిళా యూనివర్సిటీ తిరుమలలో అన్నదాన క్యాంటీన్ ఇలాంటి ఎన్నో గొప్ప గొప్ప పథకాలను తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని సందర్భంగా వారు తెలియజేశారు. దేశ చరిత్రలో ఎక్కడా కూడా చేయని విధంగా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన మహనీయుడని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల కోసం ఎమ్మెల్యే టికెట్లను సైతం కేటాయించి చట్టసభల్లో వారు అడుగుపెట్టే విధంగా తెలుగుదేశం పార్టీ అవకాశం కల్పించిందన్నారు. తాను కూడా ఎన్టీఆర్ అభిమానిగా రాజకీయాల్లోకి ప్రవేశించిన విషయాన్ని గుర్తు చేశారు. నందమూరి తారక రామారావు ఆశయాలను చంద్రబాబు, నారా లోకేష్ లు కొనసాగిస్తూ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారన్నారు.. తిరుపతి నగరంలో పెద్ద ఎత్తున ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగిందన్నారు. వెనుకబడిన కులాల కోసం, ప్రజల అభివృద్ధి కోసం రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. 43 ఏళ్ల ప్రస్థానంలో సమాజం ఎంతో అభివృద్ధి చెందేలా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపిన ఘనత తెలుగుదేశం పార్టీ దేనని చెప్పారు . ఈ వేడుకల్లో నగర డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సదాశివం రాష్ట్ర నాయకులు కోడూరు బాలసుబ్రమణ్యం దంపూరు భాస్కర్ మన్యం శ్రీనివాసులు బిజి కృష్ణ యాదవ్ పార్టీ అధ్యక్షులు చినబాబు మహేష్ యాదవ్ యశ్వంత్ రెడ్డి రవిశంకర్ యాదవ్ కార్పొరేటర్ అనిత సింధుజ చంగయ్య వెంకటరత్నం బిసి నాయకులు జగన్నాదం రామారావు నాని లోక నాథం శంకర్ యాదవ్ సరోజమ్మ శాంతి నాగరాజు రామ .టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లాలో ఉపాధి అవకాశాల కల్పనకు చర్యలు

- **చిత్తూరు జిల్లా కలెక్టర్**

**చిత్తూరు, మార్చి 29 మనం న్యూస్ :** చిత్తూరు జిల్లాలో ఉపాధి అవకాశాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.. శనివారం జిల్లా సచివాలయం లోని జ్యోతిరావు పూలే భవన్ డీఆర్డీఏ సమావేశపు మందిరం నందు ఈస్ట్ మన్ ఎక్స్పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ వారు వారి సంస్థలో పనిచేసేందుకు అవసరమైన సిబ్బంది కొరకు చిత్తూరు రూరల్ ,అర్బన్, గుడిపాల, బంగారుపాళ్యం మండలాల స్వయం సహాయక సంఘ మహిళలలో టైలరింగ్ లో శిక్షణ పొందిన మహిళలతో ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి అవకాశాల కల్పనకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతుందని తెలిపారు. చిత్తూరు జిల్లా కేంద్రంలో ఉపాధి అవకాశాల కల్పన లో భాగంగా ఈస్ట్ మన్ ఎక్స్పోర్ట్ గార్మెంట్స్ కంపెనీ వారు గార్మెంట్ స్థాపనకు ముందుకు రావడంఅభినందనీయమన్నారు. ఈ గవర్నమెంట్ స్థాపనకు అవసరమైన భూ కేటాయింపులను పరిశీలించడం జరుగుతుందని, గార్మెంట్స్ నిర్వహణకు సంబంధించి నైపుణ్యం కలిగిన టైలరింగ్ లో శిక్షణ పొందిన అనుభవం ఉన్న




మహిళలు అవసరమని తెలిపారు స్థానికంగా ఉన్న ఉపాధి అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన దిశగా అభివృద్ధి చెందాలని కోరారు. చిత్తూరు జిల్లా ప్రజలు ఎక్కువగా తమిళనాడు- వేలూరు, కర్ణాటక -బెంగళూరు లకు ఉపాధి అవకాశాల నిమిత్తం వెళ్లడం జరుగు తున్నదనన్నారు. గార్మెంట్స్ లో పనిచేసేందుకు ఆసక్తి ఉన్న వారి వివరాలను ఏపీఎంలో సిద్ధం చేయాలని తెలిపారు..

మహిళా పారిశ్రామికవేత్త సుధారాణి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మహిళల ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. మహిళలు గౌరవంగా పనిచేసేందుకు చొరవ చూపాలని ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ గార్మెంట్స్ లో పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారికి శిక్షణ కూడా ఇప్పించడం జరుగుతుందని తెలిపారు.

ఈడీ బీసీ కార్పొరేషన్ మరియు పిడి డి ఆర్ డి ఎ శ్రీదేవి మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ ద్వారా మహిళలకు టైలరింగ్ లో శిక్షణ ఇప్పించడం జరుగుతున్నదని ఇందుకు మహిళలు వారి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. జిల్లా కేంద్రంలో మరియు పరిసర ప్రాంతాలలో ఉపాధి అవకాశాల నిమిత్తం ఏర్పాటవుతున్న ఈ గార్మెంట్స్ నందు పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు ముందుకు రావాలన్నారు.

ఈస్ట్ మన్ ఎక్స్పోర్ట్ ప్రతినిధి మెహద్దీన్ మాట్లాడుతూ ఉపాధి కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, ఇదివరకే ఈ పరిశ్రమలను అధిక మొత్తంలో తమిళనాడు లో 17 పరిశ్రమలను స్థాపించడం జరిగిందని, ఈ పరిశ్రమలలో దాదాపుగా 20 వేల మందికి ఉపాధి కల్పించడం జరిగిందని అందులో భాగంగా ఈ పరిశ్రమ విస్తరణలో భాగంగా చిత్తూరు జిల్లాలలో ఈ పరిశ్రమ స్థాపించబోతున్నామన్నారు. ఈ పరిశ్రమలో ఎక్కువ మందికి ఉపాధి కల్పించడానికి అవకాశం ఉందని, ఉపాధి కలిగిన వారికి పరిశ్రమ వారే ట్రైనింగ్ ఇప్పించి ఉపాధి కల్పిస్తామని, ఈ పరిశ్రమలో మహిళా శక్తి అభివృద్ధి చేసేలా, వారిని ప్రోత్సహించేలా మహిళలకు 85 శాతం వరకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో భాగంగా స్వయం సహాయక సంఘ మహిళలు వారి అనుమానాలను నివృత్తి చేసుకున్నారు.

ఈ సమావేశంలో మెప్మా పీడీ రవీంద్ర జిఎం డిఐసి సూరిబాబు, ఏపీఐఐసీ జెడ్ ఎం సుబ్బారావు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి గుణశేఖర్ రెడ్డి జిల్లా ఉపాధి అధికారి పద్మజ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణారెడ్డి, జిల్లా లేబర్ అధికారి ఓంకార్ స్వయం సహాయక సంఘ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



- **ఎన్టీఆర్ విగ్రహాల వద్ద టిడిపి జెండా ఆవిష్కరణలు**
- **పార్టీ కార్యాలయాల వద్ద కేక్ కటింగ్**

**తిరుపతి మార్చి 29 మనం న్యూస్ :** తిరుపతి నగరంలో పలుచోట్లలో ఎన్టీఆర్ విగ్రహాల వద్ద పోమాలు వేసి కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు . తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పోమానులు వేసి ఘనంగా నివాళులర్పించి ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. తిరుపతి రేణిగుంట మార్గంలోని టిడిపి పార్లమెంట్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. తిరుపతిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు బీసీ కుల సంఘాల నాయకులు టిడిపి మహిళా నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తిమ్మనాయుడుపాలెంలోని ఎన్టీఆర్ విగ్రహం కు కుమారుడు వేసి పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకొని జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం అంటూ నినాదాలతో సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి టిడిపి నాయకులు షాప్ చైర్మన్ అల్యూమిని రవి నాయుడు మరియు బిసి యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ అలాగే టిడిపి సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం, తిరుపతి పట్టణ అధ్యక్షులు వట్టికుంట శంకర్ నారాయణ, దంపూరి భాస్కర్ యాదవ్, మహేష్ యాదవ్ ,కృష్ణ యాదవ్, కొండా రామారావు, టిడిపి రాష్ట్ర మహిళా కార్యవర్గ కార్యదర్శి వెంకట పుష్పావతి , ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారమ్మ మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య పద సంపదను భావితరాలకు అందించాలి

- **ఆచార్య గోవిందరాజు**
- **ముగిసిన సాహితీ సదస్సులు**

**తిరుపతి, మార్చి 29(మనంన్యూస్):** శ్రీమాన్ తాళ్లపాక అన్నమాచార్యులు తెలుగు పద సాహిత్యానికి ఆద్యుడని, ఆయన పద సంపదను భావితరాలకు అందించాలని ఎస్వీ ప్రాచ్య పరిశోధనా సంస్థ విశ్రాంత ఆచార్యులు ఆచార్య గోవిందరాజు పేర్కొన్నారు. అన్నమయ్య 522వ వర్థంతి మహోత్సవాలు తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో శనివారం ఘనంగా ముగిశాయి.

ఈ సందర్భంగా నిర్వహించిన సాహితీ సదస్సుకు అధ్యక్షత వహించిన ఆచార్య గోవిందరాజు '' తాళ్లపాక కవులు - వివిధ సేవలు '' అనే అంశంపై అంశంపై ఉపన్యసిస్తూ, ఆనాటి రాజకీయ కాలమాన పరిస్థితుల కారణంగా ప్రజల్లో అడుగంటిన భక్తిభావాన్ని చైతన్య పరిచి ఆధ్యాత్మిక సమైక్యత సాధించేందుకు శ్రీ వేంకటేశ్వరస్వామివారిని కేంద్రంగా చేసుకుని తాళ్లపాక కవులు సంకీర్తనలు రచించి వ్యాప్తి చేశారన్నారు. ఇందులో తాళ్లపాక అన్నమయ్య, ఆయన సతీమణి తాళ్లపాక తిమ్మక్క, కుమారులు, మనవళ్లు సాహిత్యంలో చేసిన కృషిని వివరించారు.

తిరుపతి ఎస్వీ ఓరియంటల్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డా.హేమంతకుమార్ ''అన్నమయ్య సంకీర్తనలలో తాత్త్విక చింతన '' అనే అంశంపై ఉపన్యసిస్తూ, వైరాగ్యం, విరక్తి, కోర్కెలు లేక పోవడం వంటి వాటిని ప్రబోధిస్తూ, ప్రజలను ఆధ్యాత్మికత, మోక్ష మార్గంలో నడేపేందుకు అన్నమయ్య సంకీర్తనను రచించినట్లు తెలిపారు. వేదాంతాన్ని భక్తి అనే రసగుళిక ద్వారా సామాన్య ప్రజలకు చేరువ చేసిన మహనీయుడు అన్నమయ్య అన్నారు. నామ సంకీర్తన, నామ జపంతో జాతి, కుల, మతాలకతీతంగా భగవంతుని చేరవచ్చని తెలిపారు. శ్రీవారిని సంకీర్తన ద్వారా సామాన్యులకు చేరువ చేసేందుకు



అన్నమయ్య కృషి చేసినట్లు వివరించారు. హైదరాబాద్కు చెందిన ప్రముఖ సాహితీవేత్త శ్రీ శంకరరావు '' అన్నమయ్య పద సాహిత్యం - పరిష్కర్తల కృషి '' అనే అంశంపై అంశంపై ఉపన్యసిస్తూ, 500 ఏళ్ల క్రితం నాటి అన్నమయ్య సాహిత్యంలో నాటి వైభవాన్ని, సామాజిక జీవనాన్ని అద్భుతంగా వర్ణించారని ఆయన తెలిపారు. అన్నమయ్య నవ్య సంకీర్తనలను సేకరించి 'తాళ్ళపాక సంకీర్తనలు- పరిశోధనలు - కొత్తగా వెలుగు చూస్తున్న తాళ్ళపాక కవుల పద సాహిత్యం' ను గ్రంథంగా రూపొందించినట్లు చెప్పారు. ఈయన కీర్తనల్లో భాష, సాహిత్యం, కళలు తదితర అన్ని అంశాల్లో ఉన్నతస్థాయి కనిపిస్తుందన్నారు. భక్తజనానికి వీనులవిందుగా శ్రీ వేంకటేశ్వరుని నామంతో కీర్తనలు రచించి అన్నమయ్య ప్రాచుర్యంలోకి వచ్చారని తెలిపారు. అన్నమయ్య కీర్తనలను పరిష్కరించడంలో సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి, వేటూరి ప్రభాకరశాస్త్రి, రాళ్ళ పల్లి అనంత కృష్ణ శర్మ వంటి మహానుభావులు చేసిన కృషిని వివరించారు. సాయంత్రం 6 నుండి 8.30 గంటల వరకు తిరుపతికి చెందిన శ్రీ నాగేశ్వర నాయుడు బృందం సంగీత సభ, రాజమండ్రికి చెందిన శ్రీమతి విజయలక్ష్మీ బృందం హరికథ గానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు రాజగోపాలరావు, ఇతర అధికారులు, కళాకారులు, పురప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి, మార్చి 29 మనం న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ ను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు త్వరలో వార్డుబాటను ప్రారంభిచనున్నట్లు ఆయన ప్రకటించారు. శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు తన కార్యాలయంలో ప్రజాదర్బార్ లో ఎమ్మెల్యే అధికారులతో కలిసి ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ప్రజాదర్బార్ లో మొత్తం 76 వినతులు రాగా మున్సిపల్ కార్పోరేషన్ కు సంబంధించి 33 వినతి పత్రాలు వచ్చాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి 14 వినతి పత్రాలు అందాయి. టిటిడి, దేవాదాయశాఖకు సంబంధించి 8 మంది ఎమ్మెల్యేకు వినతులు ఇచ్చారు. పోలీసు శాఖకు సంబంధించి మూడు, నీటిపారుదల శాఖకు సంబంధించి ఒక వినతి వచ్చాయి.

మిగిలిన 17 వినతులు సాధారణ సమస్యలకు సంబంధించి రాగా వీటిలో కొన్నింటిని ఫోన్ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి తక్షణం పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల సమస్యల పరిస్కారించడానికి ప్రజాదర్బార్ తోపాటు జనవాణి కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్భార్ ను ఇకపై ప్రతి శనివారం



నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. కాగా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడంతోపాటు పరిష్కారం కోసం త్వరలో వార్డుబాట నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డిప్యూటీ తహశిల్దార్ రామచంద్రయ్య, ఎస్పీడిఎల్ ఏడి రామాంజనేయులు, కార్పోరేటర్లు నరసింహాచ్చారి, నరసింహా, ఎన్డీఏ నాయకులు తమ్మినేని వెంకటేశ్వర రావు, రాజా రెడ్డి, నైనార్ శ్రీనివాస్, మహేష్ యాదవ్, పాటకం వెంకటేష్, బాబ్జి, కీర్తన, బాలిశెట్టి కిషోర్, కెఎంకె లోకేష్, హరిశంకర్, మునస్వామి, ఆర్కాట్ కృష్ణప్రసాద్, జీవకోన సుధా, రాజేష్ ఆచ్చారి, ఆముదాల వెంకటేశ్, లక్ష్మీ, రాధా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన ఏపీఎస్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్

- **పరిశ్రమలలో మెరుగైన విద్యుత్ సరఫరాకు స్థానిక సిబ్బందికి సూచనలు**

**శ్రీసిటీ, మార్చి 29, మనం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఏపీఎస్పీడీసీఎల్) తిరుపతి చీఫ్ ఇంజనీర్ జానకిరాం శనివారం శ్రీసిటీని సందర్శించారు. విద్యుత్ సరఫరా అంతరాయాన్ని అరికట్టి, మెరుగైన సరఫరా అందించాలన్న శ్రీసిటీలోని జపాన్ పరిశ్రమల అసోసియేషన్ ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ కు చేసిన అభ్యర్థన మేరకు సీఈ విచ్చేశారు. శ్రీసిటీలోని కొన్ని పరిశ్రమలలో విద్యుత్ సరఫరా, ఇతర సమస్యలను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ సబ్ స్టేషన్లు, విద్యుత్ లైన్లను తనిఖీ చేశారు. అనంతరం ట్రాన్స్కో సూపరింటెండెంట్ ఇంజనీర్, ఇతర విద్యుత్ అధికారులతో సమావేశమై, అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం చేపట్టాల్సిన చర్యలపై పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు.



# బంగారు తిరుచ్చి పై ఊరేగిన సుందరరాజస్వామి

**తిరుచానూరు, మార్చి 29 మనం న్యూస్ :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి అనుబంధ ఆలయంలో కొలువైన శ్రీ సుందరరాజస్వామి వారు శనివారం బంగారు తిరుచ్చి పై మాడా వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి జన్మనక్షత్రం ఉత్తరాభాద్ర సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీ కృష్ణస్వామివారి ముఖ మండపంలో శ్రీ సుందరరాజ స్వామి ఉత్సవర్లకు అభిషేకం చేశారు.

సాయంత్రం శ్రీ సుందరరాజస్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి తిరుచ్చి పై కొలువుదీర్చారు. అనంతరం విశేషాలంకరణలో విరాజిల్లుతున్న స్వామివారు ఉభయ దేవేరులతో కలసి తిరుచ్చి పై కొలువుదీరి నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు అభయప్రదానం చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారికి కర్పూర నీరాజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, ఇన్స్పెక్టర్లు సుభాస్కర్ నాయుడు, చలపతి, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.



## సూర్యకాంత సుమమూ నాయకుడు



లోకాన్ని మేల్కొల్పుతూ చైతన్యపరిచే
ఆ లోకబాంధవుడైన సూర్యుడిని-
నిస్వార్థంగా, నిష్కల్మషప్రేమభక్తితో
అంకితభావంతో అనుసరిస్తుంది
సూర్యకాంత సుమం!

లోకాన్ని అసాధ్యమైన వాగ్దానాలతో
మోసగిస్తూ
ప్రజలను గొంతువిప్పలేని అచేతనావస్థలో
ఉంచుతూ
ఆ ప్రజల సమస్యలను కావాలనే
నిత్యనూతనంగా పెంచి పోషిస్తూ

తమ ఓట్ల కిరణాలతో తనను
వెలుగులోకి తెచ్చిన
పజాసూర్యుడి పట్ల ఆరాధనా భావం వీడి
ప్రజానామాన్ని తూతూమంత్రంగా
పలుకుతూ,
నీతీనిజాయితీలకు తిలోదకాలిస్తూ,
న్యాయధర్మాలకు తమ కనుకూలంగా
వక్రభాష్యాలు చెప్పుకుంటూ,

సత్యాన్ని హత్యచేస్తూ
విలువలకు శిలువేస్తూ,
పిల్లులను తరిమి ఆ గోడల ఆక్రమిస్తూ
స్వార్థబుద్ధితో స్వపక్ష,
విపక్షభేదా లేవీ లేకుండా
ఆధికారికపదవీ అలంకారసూర్యుడి కోసం
నిద్రలో సైతం కలవరిస్తూ పలవరిస్తూ
అనుక్షణమూ తిరుగుతూండేవాడు
నేటి 'నాయకుడు'!

ఆహా!ఆ నిస్వార్థ సూర్యకాంత సుమ మెక్కడ?
స్వార్థగహనారణ్యాలను దట్టంగా పుట్టించుకునే,

కోట్లశతాబ్దాల ఊసరవెల్లులు అసహ్యంగా
ముఖాలు తిప్పుకునే నేటి నాయకు డెక్కడ?
ఇరువురి మధ్యా భూమ్యాకాశాంతరభేదం!!!

- 'రఘువర్మ'
9290093933

# లోకాః సమస్తా సుఖినో భవన్తు...!



జడప్రాయమైన జగత్తులో చైతన్యాన్ని రగుల్కొల్పి మానవాళిలో నూతనాశయాలను అంకురింపచేసే శుభదినం 'ఉగాది'. శిశిర ఋతువులో రాలిన ఆకులులా మనలో ఉన్న కామ, క్రోధాలని విడిచిపెట్టి,'వసంతం'లో మనలో మానవత్వం ఇంకా మిగిలే ఉందని, దేహీ! అన్నవారికి పిడికెడు అన్నం పెట్టాలని, దాహంతో ఉన్నవాళ్ళకి గుక్కెడు నీరు ఇవ్వాలని, ఆకలితో ఉన్న పసిపిల్లలకు అక్కున చేర్చుకోవాలని, కులమతాలకు, అతీతంగా సాటి మనిషిని ఆదుకోవాలని మన తరువాత తరంవారికి జ్ఞానాన్ని చిగురింపజేయాలి. అలాగే మన జీవితాలలో కూడా నూతనాశయాలు అంకురించాలనే సందేశం ఇవ్వాల్సిన రోజిది. కొత్త ఆశలు, సంకల్పాలతో మొదలయ్యే రోజు. ఈ రోజు నుండే తెలుగు సంవత్సరం మొదలవుతుంది కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ. సంప్రదాయానుసారంగా రైతులను గౌరవించే వేడుక ఈ పండగ. ఈ పండుగను తెలుగు సంస్కృతి, సంప్రదాయాల ప్రతీకగా భావిస్తారు. ఉగాది తెలుగు వార్షిక పంచాంగ ప్రకారం కొత్త సంవత్సరాన్ని సూచించే ప్రముఖ పండుగ.

### యుగానికి ఆది

ఉగాదిని యుగాది అని కూడా పిలుస్తారు. ఇది సంస్కృత పదాలు 'యుగ'(యుగం), 'ఆది' (ప్రారంభం) నుండి వచ్చింది. అంటే 'కొత్త యుగం ప్రారంభం' అని అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయణాల ద్వయ సంయుతం యుగం కాగా ఆ యుగానికి ఆది యుగాదిగా మారింది అని చెప్తారు. వసంత ఋతువు ప్రారంభంలో వచ్చే ఈ ఉగాది పండుగ ప్రధానంగా ప్రకృతి పండుగ. శిశిరంలో ఆకులు రాలిపోయి మోడుగా మారిన చెట్లన్నీ వసంతం రాగానే కొత్త చిగుళ్లు తొడిగి ప్రపంచమంతా పచ్చగా మారి ప్రకృతి కాంత పరవశించే సమయంలో జరుపుకునే పండుగ ఈ ఉగాది. హిందూ పురాణాల ప్రకారం బ్రహ్మదేవుడు ఈ జగత్తును చైత్ర మాస శుక్లపక్ష ప్రథమ దినాన సూర్యోదయ వేళ సమగ్రంగా సృష్టించాడంటారు. తరువాత ఆయన రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలను సృష్టించాడు. కాబట్టి ఉగాది విశ్వ సృష్టికి మొదటి రోజు అని నమ్ముతారు. కాలగణాన్ని గ్రహ, నక్షత్ర, రుతు, మాస, వర్ష, వర్షాధికులను బ్రహ్మదేవుడు ఈనాడు ప్రవర్తింప చేసాడన్నది పెద్దల భావన. ఈ విధంగా, పురాణాలు ఉగాదిని కేవలం సంవత్సరాది పండుగగా కాకుండా, సృష్టి, కాలగణన, ధార్మికత, ప్రకృతి చక్రాలతో అత్యంత సన్నిహితంగా ఉన్న పవిత్ర దినంగా వర్ణిస్తున్నాయి. వేదాలను హరించిన సోమకుని వధించి మత్స్యావతారిదారియైన విష్ణువు వేదాలను బ్రహ్మకప్పగించిన శుభతరుణ పురస్కారంగా విష్ణువు ప్రీత్యర్థం 'ఉగాది' ఆచరణలోకి వచ్చెనని పురాణప్రతీతి. చైత్ర శుక్ల పాడ్యమినాడు విశాల విశ్వాన్ని బ్రహ్మదేవుడు సృష్టించాడు. కనుక సృష్టి ఆరంభించిన సంకేతంగా ఉగాది జరుపబడుతుందని కూడా చెప్పబడుతుంది. పురాణాలు ఈ రోజును కాలగణన ప్రారంభానికి సంకేతంగా పరిగణిస్తాయి. కృతయుగం ఈ రోజునే ప్రారంభమైందని నమ్మకం. రాముని పట్టాభిషేకం వసంత ఋతువులో జరిగిందని కొన్ని కథనాలు ఉన్నాయి. ఈ పట్టాభిషేకం కొత్త యుగం ప్రారంభానికి, ధర్మస్థాపనకు చిహ్నంగా పరిగణించబడుతుంది. శాలివాహన చక్రవర్తి చైత్ర శుక్లపాడ్యమినాడే పట్టాభిషిక్తుడై తన శౌర్యపరాక్రమాలతో శాలివాహన యుగకర్తగా భాసిల్లిన కారణాన ఆ యోధాగ్రని స్మృత్యర్థం ఉగాది ఆచరింపబడుతుందని చారిత్రక వృత్తాంతం. 12వ శతాబ్దంలో భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు భాస్కరాచార్యుడు ఉగాదిని నూతన సంవత్సర



ప్రారంభంగా గుర్తించాడు.

ఉగాది రోజున కొత్తగా పనులు ప్రారంభించుట పరిపాటి. ఆ రోజున ప్రాతః కాలమున లేచి ఇళ్లు, వాకిళ్లు, శుభ్రపరచుకుంటారు. తలంటి స్నానం చేసి, కొత్త బట్టలు ధరించి, ఉగాది పచ్చడితో దినచర్య ప్రారంభిస్తారు. ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి అలంకరిస్తారు. ఈ రోజున పంచాంగ శ్రవణం జరుపుట ఆనవాయితీగా వస్తుంది. ఆ సంవత్సరంలోని మంచి చెడులను, కందాయ ఫలాలను, ఆదాయ ఫలాయాలను, స్థూలంగా తమ భావిజీవిత క్రమం తెలుసుకొని దాని కనుగుణమైన నిర్ణయాలు తీసుకోవటానికి ఇష్టత చూపుతారు. ఈ ఆనందకరమైన సందర్భాన్ని ప్రియమైనవారితో ఆనందంగా కలిసి జరుపుకుంటారు. దాతృత్వానికి దానధర్మాలు చేస్తారు. ప్రత్యేక వంటకాలు తయారు చేస్తారు. దేవాలయాలను సందర్శిస్తారు. హిందూ గ్రంథాల ప్రకారం, విష్ణువును 'యుగదికృతం' (యుగాల సృష్టికర్త) అని కూడా పిలుస్తారు. ఉగాది రోజున విష్ణుపూజ చేయడం వలన సకల పాపాలు పోతాయని పురాణ ప్రతీతి. అంతే కాదు వసంత ఋతువు కూడా అప్పుడే మొదలవుతుంది. అందుకే కొత్త జీవితానికి నాందికి గుర్తుగా ఉగాది పండుగను జరుపుకుంటారు.

### షడ్రుచుల సమ్మేళనం

ఉగాది'పచ్చడి' ఈ పండుగకు ప్రత్యేకమైంది.షడ్రుచుల సమ్మేళనం. తీపి (మధురం), పులుపు (ఆమ్లం), ఉప్పు (లవణం), కారం (కటు),చేదు (తిక్త), వగరు (కషాయం) అనే ఆరు రుచులు కలసిన ఉగాది పచ్చడి తెలుగువారికి ప్రత్యేకం. ఉగాది పచ్చడి అనేది ఉగాది పండుగ సందర్భంగా తెలుగు సంప్రదాయంలో తయారు చేసే ఒక ప్రత్యేకమైన వంటకం. ఇది కేవలం ఆహార పదార్థం మాత్రమే కాదు, జీవితంలోని వివిధ రుచులను, అనుభవాలను సూచించే ఒక సాంకేతిక వంటకంగా భావిస్తారు. ఈ పచ్చడిలో సాధారణంగా ఆరు రకాల రుచులు కలిసి ఉంటాయి, ఇవి జీవితంలోని సుఖ-దుఃఖాలను ప్రతిబింబిస్తాయి. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుంది.

### ఋతువుల రాణి వసంతం

'వసంతం వచ్చింది, ప్రకృతి పచ్చదనంతో నవ్వుతోంది!' ఉగాదితో వసంత ఋతువు ప్రారంభమవుతుంది. ఈ ఋతువు ప్రకృతి పునరుజ్జీవనాన్ని, కొత్త ప్రారంభాలను సూచించే ఋతువు. వసంతకాలం ప్రకృతిలో అనేక అందమైన మార్పులను తెస్తుంది. ప్రకృతికి కొత్త జీవితాన్ని తెస్తుంది. వాతావరణం చల్లగా ఆహ్లాదకరంగా ఉంటుంది. చెట్లు చిగుర్చి ప్రకృతి శోభాయమానంగా వుంటుంది. ప్రకృతి అత్యంత మనోహరంగా, రంగురంగులతో ఉంటుంది. ఈ కాలం ప్రకృతికి ఒక నవ్యత్వాన్ని, తాజాదనాన్ని తెస్తుంది. ప్రకృతి అంతటా పచ్చదనంతో రంగురంగుల పూలతో వికసిస్తాయి. ఇది ప్రకృతికి అందమైన రూపాన్ని ఇస్తుంది. మందార, బంగారు పువ్వు, జాజి, చంపకం, నారింజ పూలు వంటి పువ్వులు వికసిస్తాయి. పచ్చని పొదల మధ్య నుండి వెలువడే రంగురంగుల పుష్పాలు కళ్లకు విందు చేస్తాయి.

ప్రకృతి సౌందర్యంగా ఉంటుంది. చెట్లు చిగురించడం, పూలు పూయడం, పరిసరాలు పచ్చగా మారడం ఈ ఋతువు యొక్క ప్రత్యేకత. కొన్నిసార్లు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కూడా కురుస్తాయి. మామిడి చిగుళ్ళు, కోకిలల కూతలు వసంత ఋతువును మరింత ఆహ్లాదకరంగా చేస్తాయి. పక్షులు పాటలు పాడటం, గూళ్ళు కట్టుకోవడం, తేనెటీగలు, సీతాకోకచిలుకలు పువ్వుల పుప్పొడిని సేకరిస్థాయి. ఈ ఋతువును 'ఋతువుల రాణి'గా పరిగణిస్తారు.వసంత ఋతువు ప్రకృతి, మానవ జీవితంలోని సృజనాత్మకత, ఆరోగ్యం, సంస్కృతికి సంబంధించిన అనేక అంశాలను కలిగి ఉంది. ఇది కొత్త ఆశలు, సంకల్పాలతో కూడిన ఋతువు. ప్రకృతికి, మానవునికి విడదీయరాని సంబంధం ఉంది. మానవుల మనుగడకు కావలసిన ప్రతిదీ ప్రకృతి నుంచే లభిస్తుంది. ఆహారం, నీరు, గాలి, నివాసం, ఇలా చెప్పుకుంటూ పోతే మన అవసరాలన్నీ ప్రకృతి నుంచే తీరుతాయి. ప్రకృతి మన సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, సాహిత్యంపై ప్రభావం చూపుతుంది. పండుగలు, ఆచారాలు, కళారూపాలు ప్రకృతితో ముడిపడి ఉంటాయి. ప్రకృతి ఒడిలో ఉండటం వల్ల మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అడవులు, పచ్చదనం ఒత్తిడిని తగ్గిస్తాయి, ఆనందాన్ని పెంచుతాయి. వ్యవసాయం, పర్యాటకం, పరిశ్రమలు వంటి ఆర్థిక కార్యకలాపాలకు ప్రకృతి ముడిసరుకును అందిస్తుంది. ప్రకృతిలో సమతుల్యత దెబ్బతింటే మానవుల మనుగడ ప్రమాదంలో పడుతుంది. పర్యావరణ కాలుష్యం, వాతావరణ మార్పులు వంటివి మానవులకే కాకుండా అన్ని జీవులకు హాని చేస్తాయి. అందుకే ప్రకృతిని సంరక్షించడం మన బాధ్యత. ప్రకృతిని గౌరవిస్తూ, పర్యావరణాన్ని కాపాడుతూ, సహజీవనం సాగించడం అవసరం.

### పెద్దలు సందేశం ఇవ్వాలి

ఈ సందర్భంగా ప్రస్తుత యువతకు పెద్దలు సందేశం ఇవ్వాలి. మన సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను గౌరవిస్తూ ఆధునిక సవాళ్లు, జీవితంలో సమతుల్యతను కాపాడుకోవడంపై దృష్టి పెట్టమనాలి. తమ అనుభవాల నుండి నేర్చుకున్న సత్యాలు, సంస్కృతి, కుటుంబ బంధాలు, నైతికతల ప్రాముఖ్యతను యువతకు గుర్తు చేయాలి. 'శ్రమే జయం' అని 'ముందుకు సాగుతున్నప్పుడు మీ మూలాలను మర్చిపోకండి' అని చెప్పి తీరాలి. ఇంకా యువత స్వార్థం లేకుండా సమాజంలో సానుకూల మార్పుకు కృషి చేయాలని తెలపాలి. 'విఫలమే విజయానికి మెట్టు' అనే దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, ప్రతి అడ్డంకిని అభివృద్ధికి అవకాశంగా చూడాలని సలహా ఇవ్వాలి. యువతకు 'మీరు భవిష్యత్తు, కానీ మీ చర్యలు శాశ్వత ప్రభావాన్ని కలిగిస్తాయి. జ్ఞానంతో, దయతో, ధైర్యంతో ముందుకు సాగండి'. అని చెప్పాలి.

### యువతరం బాధ్యత

కుటుంబ బంధాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. పెద్దలన అనుభవాలను గౌరవించాలి. విద్యను ఎప్పటికీ విస్మరించ గూడదు. నిరంతరం జ్ఞానాన్ని సంపాదించడానికి ప్రయత్నించాలి. విమర్శనాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించుకోవాలి.

కష్టపడి పనిచేయడానికి సిద్ధంగా ఉండాలి. పట్టుదలతో లక్ష్యాలను సాధించడానికి ప్రయత్నించాలి. వైఫల్యాలకు భయపడకూడదు. సమాజానికి ఉపయోగ పడే పనులు చేయాలి. పర్యావరణాన్ని పరిరక్షించడానికి కృషి చేయాలి. ఇతరులకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉండాలి. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. వ్యసనాలకు దూరంగా ఉండాలి. ఈ ఉగాది నాడు మనమందరం ఆనందంగా ఉందాం. లోకాః సమస్తః సుఖినో భవన్తు !

- జనక మోహన రావు దుంగ
8247045230

# శ్రీ విశ్వావసుకు స్వాగతం

ఉగాది అనగానే ప్రతి తెలుగు వారికి ఎక్కడ లేని సంతోషం వస్తుంది. పండుగకు కొద్ది రోజుల ముందే ఇంటిని శుభ్రపరచడం చేస్తుంటారు. కొత్త బట్టల కొనుగోలుతో షాపు లన్నీ కళ కళ లాడుతూవుంటాయి. వివిధ ప్రదర్శన పోటీలు ఎవరి అభిరుచికి అనుగుణంగా వారు ఏర్పాటు చేస్తుంటారు. ముఖ్యంగా వృషభాలచే బండ లాగుడు పోటీలు ఏర్పాటు అవుతుంటాయి. ఈ పోటీకి చూడచక్కని కోడెలు తమ రాజసం ప్రదర్శిస్తాయి. భారీ బహుమతులు కూడా ఉంటాయి. మనది ముఖ్యంగా వ్యవసాయిక దేశం కనుక ఉగాది నుంచి వచ్చే ఉగాది వరకు పాలేర్లు వ్యవసాయ దారుల గృహలలో పనికి కుదురుతారు. ఉగాది పండుగ రోజున విపరీతమైన వేప పూత ఉంటుంది. వేప పూతకు ఉగాదికి అవినభావ సంబంధం ఉంది. ఆరు రుచుల కలయికలో వేప పూత కలుపుతారు.



ఆరు రుచులు అంటే తీపి, చేదు, కారం, వగరు, పులుపు,ఉప్పు వీటినే షడ్రుచులు అంటారు. వీటితో కలసి చేసినదే ఉగాది పచ్చడి. ఆ రోజు ప్రతి ఒక్కరూ ఉగాది పచ్చడి రుచి చూస్తారు. ఉగాది రోజు ఉగాది పచ్చడి చవి చూస్తే ఇక ఆ ఏడాదంతా శుభాలే జరుగుతాయాని నమ్మకం. ఇక ఆరోజు పిండి వంటలకు కొదువ లేదు. ప్రతి ఒక్కరూ వారి వారి తాహతుకు తగ్గట్లుగా పిండి వంటలు చేసుకుంటారు. బంధు మిత్రులతో ప్రతి గృహం ఆహ్లాదకరంగా ఉంటుంది. ఇక సాయంకాలం కోవెలకు వెళ్ళి పూజలు చేస్తారు. తదుపరి పంచాంగ శ్రవణం వింటారు. పురోహితులు రాసుల ఫలాలు చెబుతుంటారు. దోష నివారణకు నివారణోపాయలు కూడా చెబుతారు. ఉగాది రోజున కోయిల కుహు, కుహు రాగాలు వినాలని ప్రతి ఒక్కరూ ఉవ్విళ్ళురుతుంటారు. ఉదయ కాలం, సాయ సంధ్య వేళలో మామిడి గుబురులో కమ్మగా గానం ఆలపిస్తాయి. ఆ రాగానికి తన్మయులై ప్రతి వారి మనసు పులకిస్తుంది. మనకు ఆంగ్ల క్యాలెండరు జనవరి 1 నూతన సంవత్సరం జరుపుకున్న, తెలుగు వాళ్ళు ఉగాదిని తెలుగు సంవత్సరాదిగా, ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకుంటారు. ప్రతి వారి జీవితాలలో ఉగాది ఒక వెలుగు పండుగ కావాలని, ఆ ఏడాది అంతా కొన్ని చిక్కులు ఎదురయినా ధైర్యంతో ముందడుగు వేసి విజయ పథంలో నడవాలని, ఉగాది ప్రతి తెలుగు వారికి షడ్రోపేతమైన రుచులు అందిస్తుందని, ఆరు రుచుల కలయికే జీవితమని, విజయలకు పొంగి పోకుండా, ఓటమికి నిరాశ చెందకుండా ఉండాలి. ఈ ఉగాది రోజున, అంటే రెండు, మూడు రోజుల ముందు వివిధ ప్రాంతాలలో కవి సమ్మేళనాలు జరుగుతుంటాయి. ప్రతి కవిని సన్మానించటం మన సంప్రదాయం. ఉగాది ప్రతి తెలుగు వారికి శుభాలను ఇవ్వాలని కోరుకుందాం. ప్రతి వారికి శ్రీ విశ్వవసు నామ శుభాకాంక్షలు.

- కనుమ ఎల్లారెడ్డి
93915 23027



# ఉగాది వచ్చింది



మామిడి తోరణాలు
పసుపుపచ్చని వాకిళ్లు
యువతుల లంగావోణీలు
మా ఇల్లు పండుగ
పలకరింపుల లోగిళ్ళు
షడ్రుచుల మేళవింపు
చెడును విసర్జింపు

ప్రతి ఏడాది తానొస్తూ.. వస్తూ..
ఎన్నో ఊసులు మోసుకొస్తుంది
కోయిల గానాలతో,
ప్రకృతిని పులకరింపజేసే
సంగీతాన్ని వినిపిస్తుంది
వేపచెట్టు పూతను రాల్చుతూ
వెచ్చగా పలకరిస్తుంది

గడిచిన చేదైన జ్ఞాపకాలను
విసిగిస్తున్న వ్యాపకాలను వదిలేయ్ ...
వెనుదిరిగి పదేపదే చూడకు
తడిపేస్తున్న ఆలోచనలతో తల్లడిల్లక
నీలోని బద్ధకాన్ని వదిలి లే నిద్దుర...
బలవంతంగా బాగుపడమని చెప్పరెవ్వరు
నీకై నువ్వు లేవాలి నీ విజయాన్ని తట్టి లేపాలి
ప్రతి అడుగు నూతన ప్రారంభం కావాలి
వసంతం మారితే బ్రతుకులు మారవు
ఇంటిని అలంకరిస్తే పరిస్థితులు చక్కబడవు
ఉగాది వచ్చిందని సరదాలు కాదు
దగా చేసే.. నీ మనస్తత్వం మారాలి...
నిన్నటిలా రేపుండకూడదన్న అభిరుచుండాలి
నేటి నీ అడుగుల్లో స్థిరత్వముండాలి

- వాసి జ్యోత్స్న
9866843005

## ఉగాది ఉత్సాహ గీతం



చెట్లు రిఫ్రెష్ అవుతూ
ఆకులు జల జల రాల్చుకుంటూ
లేత చిగుళ్ళను స్వప్నిస్తూ!

కోకిలలు కాలాన్ని గుర్తు చేస్తూ
చిగుళ్ళు తింటూ
స్వరాలను శృతి చేసుకుంటూ!

కొమ్మల చాటున మామిడి పిందెలు
పుల్లని వాసనలు వెదజల్లుతూ
అందరి నోళ్ళల్లో నీళ్ళు ఊరిస్తూ!

కొత్త పంచాంగం ఆశలను గుప్పిస్తూ
శ్రోతలను సిద్ధం చేసుకుంటూ
కవులు ఊహలకు పదును పెడుతూ!

మధ్యతరగతి బడుగు జీవులకు
కొత్త ఆశలకు ఊహలకు ఊపిరి లూదుతూ
బంగారు భవితకు దారులు తీస్తూ!

వేసవి వడగాడుపులను పుక్కలిస్తూ
కొత్త జంటలను ఉక్కిరి బిక్కిరి చేస్తూ
వేప పచ్చని జెండా ఊపుతూ ఓదార్చుతూ

మండుటెండలను ధిక్కరిస్తూ
కానుగ చెట్లు శాంతి మంత్రం పఠిస్తూ
ఓటమిని జీర్ణించుకోని రవి కన్నెర్ర జేస్తూ!

ప్రకృతి కాల పరిణామాన్ని స్వాగతిస్తూ
నవనవోన్మేష వెలుతురు గీతాలాలపిస్తూ
కవి ఊహలకు పరీక్ష పెడుతూ!

ఆశలు పల్లకీలో మనల్ని ఊరేగిస్తూ
మనిషిని ఆవలి తీరం చేర్చే యత్నమే
కొత్త ఏడాదికి ఉగాది పాడే స్వాగత గీతం!!

- కోట్ల వెంకటేశ్వర రెడ్డి
9440233261

## ఇదేమి ఉగాది? ఇదేమి ఉగాది?




నవచైతన్యానికి నాంది
పలికే బదులు
నిరాశ గొలిపే వార్తలే
నిత్యం చెవిన పడుతున్నాయి!
నవ వసంతానికి బదులు
తిష్ట వేసిన సమస్యలు తీరకుండా
ఆకులు రాలిన శిశిరంలా నవ్వుతున్నాయి!
ధరల ఆటు పోట్లకు అలిసిన సగటు మనిషిని
ఆడిస్తూ ఫుట్ బాల్ ఆడుకుంటున్నాయి!
చేతికి రాని జీతం రాళ్లు చేబదులు చేయిస్తూ
అప్పుల ఊబిలోకి నెట్టేస్తున్నాయి!
దివాలా తీసిన ఆర్థిక ప్రణాళికలన్ని
బెడిసికొడుతూ
ఖాళీ జేబులను చూపిస్తూ వెక్కిరిస్తున్నాయి!
ఇంట్లో సరుకులు నిండుకున్నప్పుడల్లా
ఆడవాళ్ల అలకల్లాగా ముక్కు మూతులు
తిప్పుతున్నాయి!
ఇదేమి ఉగాది?
ఆశల ఊపిర్లు తీస్తూ నిరాశను
నింపి ప్రాణాలు తోడేస్తున్నాయి!



వినసొంపైన
కోయిల రాగానికి బదులు కర్ణ
కఠోరమైన కాకి గోలను వినిపిస్తున్నాయి!
ఇదేమి ఉగాది?
మునుపటిలా కాకుండా శ్రీ విశ్వావసులో
నైనా బతుకు బాగుపడితే అంతే చాలు!
బతికి బట్ట కట్టడం నేర్చుకుంటాము
బలుసాకు తింటూ వేయి కళ్ళతో
మరో ఉగాదికోసం ఎదురు చూస్తుంటాము!!

- ఎస్. జవేరియా
9849931255

## పచ్చడి



ఉగాది కాంతి
ఋతువుల స్రవంతి
రుచుల మార్గం
కోకిల రాగం
హామీల స్వరగానం
సాగని మేళం
జనం పచ్చడి
ఉచితాల ఉచ్చులు
లంకా దహనం

- రేడియమ్
9291527757

## మా చుట్టూ కంచెలా పాతిపో



నీ చెలిమితో... మా హృదయాలు లేడి పిల్లలై
గెంతాలని నీ రాక కోసం
స్వాగత తోరణాలు అల్లి వేచి చూస్తున్నాము

సీయెం పీయెం వస్తే
వేదికలు ముస్తాబైనట్లు...
హామీల వర్షం మైకుల్లో దద్దరిల్లినట్టు

ఆర్భాటంగా ఆశల
చిగుళ్ళతో అడుగెడతావు
హామీలు మాదాక చేరవు
ఆశలు ఎందాకా తీరవు

శిశిరమా మనిషిలో
నువు రాల్చిన మానవతా విలువల్ని...
మళ్ళీ చిగురింపజేసి వసంతమై సమాజంలో
సంతోషాలను పూయించు
ఆ... కోకిల గొంతులోని మాధుర్యాన్ని పల్లకికట్టి
మాభుజాలపై ఊరేగిస్తాము
కానీ... కృషీవలుని
స్వేదబిందువులకు పాడే కట్టి
వాడి ఆత్మాభిమానాన్ని
సమాధులుగా ఊరేగించకు

ఏ అగాథంలోకి జారి
ఒంటరిదై అల్లాడుతున్నదో..
ఆ.. నైతికతకు రెక్కలు అతికించి చిగురించే
విలువల కొమ్మలపైనా వాలించు

స్వార్థపు కత్తుల మొనలకు వేలాడుతున్న
నీతినిజాయితీ తీపి
బంధాలను తెచ్చి
మా చుట్టూ కంచెలా పాతిపో
ఉగాది... అల్లకల్లోలమౌవుతూ దిక్కు తోచని
దారుల్లో సంచరిస్తున్న మానవాళికి ఒక
దిశానిర్దేశనమవుతావని ఆశిస్తూ ఆహ్వానం
పలుకుతున్నా.....

- కొప్పోలు యాదయ్య
9494273703

ఎడిట్ పేజీ కోసం మీ సామాజిక విశ్లేషణలు, సాహిత్య వ్యాసాలు
manamlekhalu@ gmail.com మెయిల్ అడ్రస్‌కు పంపగలరు. - ఎడిటర్

# ఘనంగా టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం



కర్నూల్ మార్చి 29 (మనం న్యూస్): తెలుగుదేశంపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో కర్నూల్ నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమమునకు జిల్లా పార్టీ నాయకులు కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యులు గౌరు చరితా రెడ్డి, కొడుమూరు నియోజకవర్గం శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి, యం.యల్.సి బి.టి.నాయుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజి మంత్రివర్యులు కె.ఇ.ప్రభాకర్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, రాష్ట్ర డైరెక్టర్లు షేక్ ముంతాజ్, నంద్యాల నాగేంద్ర, ధరూర్ జేంస్, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు వై.నాగేశ్వరరావు యాదవ్, పోతురాజు రవికుమార్, కె.వి.సుబ్బా రెడ్డి, పద్మలత రెడ్డి, కె.ఇ.జగదీష్, దాశెట్టి శ్రీనివాసులు, శ్రీనివాస్ భట్, నరసిమ్హులు, నంధి మధు, బషీర్, చంద్రకాంత్, సత్రం రామక్రిష్ణుడు, మల్లెల పుల్లా రెడ్డి, పేరపోగు చిన్న మారెన్న, బాబు రావు, రామాంజనేయులు, పేరపోగు రాజు, పౌల్ రాజ్, కార్యకర్తలు మరియు అభిమానులతో అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని పూర్తి విజయవంతం చెయడమైనది. కార్యక్రమంలో భాగంగా ముందుగా యన్.టి.ఆర్ సర్కిల్ నందు పార్టీ వ్యవస్థాపకులు దివంగత నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్దాంజలి ఘటించారు, అనంతరం జిల్లా పార్టీ కార్యాలయం ఆవరణ యందు దివంగత నందమూరి తారకరామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో దివంగత నందమూరి తారకరామారావు గారి విగ్రహానికి పూలమాల వేసి తెలుగుదేశంపార్టీ 43వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సంధర్బంగా కేక్ కట్ చేయడమైనది. నియోజకవర్గముల వారీగా ఎంపిక చేయబడిన పార్తీ సీనియర్ నాయకులకు (1) పి.హనుమంతరావు చౌదరి (కర్నూలు), (2) కురువ పెద్ద అమీన్ (పాణ్యం), (3) మద్రి శ్రీ రాములు (పత్తికొండ), (4) జి.క్రిష్ణయ్య యాదవ్ (కోడుమూరు), (5) యస్.ఖాసిం వలి (ఎమ్మిగనూరు), (6) ముత్తు రెడ్డి (మంత్రాలయం), (7) యస్.మారుతి రావు (ఆదోని), (8) నగరడోన కిష్టప్ప (ఆలూరు) శాలువా వేసి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా 43 సంవత్సరాల తెలుగుదేశం పార్టీ పేరుభావదినంగా పార్టీ పుట్టినప్పటినుంచి 43 సంవత్సరాలు 13 సంవత్సరాల కార్యకర్తగా 12 సంవత్సరాలు సాంస్క ృతి విభాగం జిల్లా జనరల్ సెక్రెటరీగా 18 సంవత్సరాలు సాంస్క ృతి విభాగం జిల్లా అధ్యక్షునిగా సేవలందించినందుకు తెలుగుదేశం పార్టీ గుర్తించి,నన్ను,సన్మానించి అభినందనలు, తెలియజేసినందుకు, నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు , ఉమ్మడి ,కర్నూలు జిల్లా ఎమ్మెల్యేలకు, మంత్రులకు ఎంపీ ,నాయకులకు, నాతోటి నాయకులకు కళాకారులకు తెలుగుదేశం పార్టీ సాంస్క ృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు పి హనుమంతరావుచౌదరిఅందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రంలో వేడుకలు



మహానంది, మార్చి29,మనంన్యూస్: గాజులపల్లి గ్రామం ఎస్సీ కాలనీలోని అంగన్వాడి కేంద్రం 2 లో ముందస్తుగా ఉగాది, రంజాన్ పండుగ వేడుకలను అంగన్వాడీ టీచర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ లక్ష్మీనారాయణమ్మ మాట్లాడుతూ పండుగల విశిష్టతను ప్రతి ఒక్క విద్యార్థి చిన్నతనం నుంచి తెలుసుకోవాలనే ఉద్దేశంతో, అంగన్వాడీ కేంద్రంలో అన్ని రకాల పండుగలను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ ఉగాది, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు పండుగల విశిష్టత గురించి తెలియజేశారు.

## పండుగలను సంతోషంగా జరుపుకోవాలి



- కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు మార్చి 29మనం న్యూస్: జిల్లా ప్రజలకు తెలుగు నూతన సంవత్సరాది ఉగాది. రంజాన్ పండుగ శుభాకాంక్షలను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ ఉగాది ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరీ, సోదరీమణులందరూ సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. అల్లాహ్ దీవెనలతో జిల్లా ప్రజలకు సకల శుభాలు కలగాలని జిల్లాఎస్పీ పేర్కొన్నారు.

## జిల్లా ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి టీజీ భరత్



కర్నూలు, మార్చి 29మనం న్యూస్: రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రివర్యులు టి.జి. భరత్ జిల్లా ప్రజలకు ఉగాది, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా మంత్రి రాష్ట్ర, జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియచేశారు.. ప్రజలకు అన్నీ శుభాలు కలగాలని, విజయాలు సిద్ధించాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ ఏడాది సమృద్ధిగా వానలు కురవాలని, పంటలు బాగా పండాలని, రైతులకు మేలు కలగాలని, అన్ని వర్గాల ప్రజలూ ఆనందంగా ఉండాలన్నారు. కొత్త సంవత్సరంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పల్లెల్లో, పట్టణాల్లో ప్రతి ఇల్లూ కళకళలాడాలని మంత్రి ఆకాంక్షించారు. అలాగే మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ పండుగ అని, సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండుగ అని, ఈ సందర్భంగా మంత్రి ముస్లిం సోదరుల కు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదరుల కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని, ముస్లిం సోదర, సోదరమణులందరూ రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని, అల్లాహ్ దీవెనలతో రాష్ట్ర ప్రజలకు సకల శుభాలు కలగాలని మంత్రి పేర్కొన్నారు.

## మైనార్టీల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మంత్రి కొండా సురేఖ



వరంగల్, మార్చి 29(మనంప్రతినిధి): మైనార్టీల సంక్షేమ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ అన్నారు.రంజాన్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వరంగల్ ఎల్ బి నగర్ లోని ఏ1 ఫంక్షన్ హల్ లో శనివారం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో మంత్రితో పాటు మాజీ ఎం ఎల్ సి కొండ మురళీధర్ రావు, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖోస్రో పాషా, తదితరులు పాల్గొన్నారు. శనివారం సాయంత్రం ముస్లింలతో కలిసి మంత్రి కొండ సురేఖ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముందుగా ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లింలకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షలను విరమింపజేశారు. అనంతరం మంత్రి కొండ సురేఖ ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులను అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించారని, ముఖ్యంగా పలు రంగంలో ప్రతిభ చాటిన యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముస్లిం మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని, ప్రభుత్వం కలిపిస్తున్న అవకాశాలను అన్ని వర్గాల ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కామారెడ్డి డిక్లరేషన్ తక్షణమే అమలు చేయాలి

- రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

కామారెడ్డి, మార్చి 29 (మనం ప్రతినిధి): తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో కామారెడ్డిలో బీసీ రౌండ్ టేబుల్ సమావేశం ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. రౌంట్ టేబుల్ సమావేశంలో



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడారు. రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లుల స్థితిపై ప్రభుత్వం ప్రకటన చేయాలనీ ఆమె డిమాండ్ చేశారు. ఈ బిల్లులను కేంద్రం ఆమోదించడంపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సమాధానం చెప్పాలని అన్నారు. బీసీల బిల్లులను కేంద్రం ఆమోదించేలా బీజేపీ ఒత్తిడి తేవాలనీ ఆమె డిమాండ్ చేశారు. కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 52 శాతం అని తేలిందనీ అప్పుడే తెలంగాణలోని బిసి కులాలకు స్పష్టంగా తెలిసిందన్నారు. కాంగ్రెస్ చేసిన కుల సర్వే ద్వారా బీసీల జనాభా తగ్గించి.. ఓసీల జనాభాను పెంచారనీ ఆమె మండిపడ్డారు. గ్రామాల వారీగా కులాల వారీగా ప్రభుత్వం జనాభా లెక్కలు బయట పెట్టాలనీ ఆమె కోరారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదని ఆమె ప్రభుత్వానికి ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల నాయకులు, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి



రంగారెడ్డి, మార్చి 29 (మనం న్యూస్): ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫ్రంట్ చైర్మన్ చీమ శ్రీనివాస్ అన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని బస్సు యాత్రలో భాగంగా శనివారము ఎల్ బి నగర్ లో శ్రీకాంత్ చారి విగ్రహానికి పూల మాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యమకారుల కు ఇచ్చిన హామీలైన 250 గజాల ఇంటి స్థలము, 25వేల రూపాయల పెన్షన్, ఉచిత బస్సు పాసు, ఆరోగ్య బీమా కార్డు వెంటనే అమలు చేయాలన్నారు. ఏప్రిల్ 21నాడు తెలంగాణ ఉద్యమకారుల ప్లినరి సీతఫల్ మండి జిహెచ్ఎంసి కమ్యూనిటీ హాల్ లో జరుగుతుంది అని అన్నారు . తెలంగాణ ఉద్యమకారులందరు పాల్గొని విజవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు గోర శ్యామసుందర్ గౌడ్, మారోజు రామాచారి, బిరెల్లి వెంకటరెడ్డి, కొండ్ర శ్రీనివాస్, కంచర్ల శేఖర్, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు



- ఎం.పి బస్తిపాటి నాగరాజు

కర్నూలు, మార్చి 29(మనం న్యూస్): కర్నూలు జిల్లా ప్రజలకు ఎం.పి బస్తిపాటి నాగరాజు ఉగాది శుభాకాంక్షలు తెలియజేసారు.. మన సంస్క ృతి, సంప్రదాయాలను తెలియజేసే పండుగే ఉగాది అన్నారు.. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం అందరికీ శుభాలు కలగజేయలని ఆకాంక్షించారు.. తెలుగు లోగిళ్ళు కొత్త శోభ సంతరించుకోవాలన్న ఎం.పి నాగరాజు.. అందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఉగాది పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించడం అందరి కర్తవ్యం

- కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్
- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూల్ మార్చి 29 (మనం న్యూస్): వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన చేయాలని కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ పిలుపు నిచ్చారు . కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు రహదారి భద్రతపై విస్తృత అవగాహన పెంపొందించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా పోలీసు అధికారులు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో ప్రజలకు రోడ్డు భద్రత , రహదారి నిబంధనల పై అవగాహన కల్పిస్తున్నారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించాలని , వేసవి కాలంలో సెలవులు రానునుండడంతో మైనర్లు విచ్చలవిడిగా బైక్ లు నడపడం చేయకూడదని, తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, ఓవర్ స్పీడ్ చేయకూడదని, ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకూడదని, డ్రంకెన్ డ్రైవ్ వంటి వాటి వలన రోడ్డు ప్రమాదాల బారిన పడకూడదని ముఖ్య పట్టణాలలో , రద్దీ ప్రాంతాలలో రోడ్డు భద్రత ప్రాముఖ్యత పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. పోలీసు అధికారులు మాట్లాడుతూ...ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలన్నారు. హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకొని కుటుంబాలను రక్షించుకోవాలన్నారు. బాధితులు ఎక్కువ శాతం హెల్మెట్ ధరించని వారేనన్నారు. ప్రజల్లో ముఖ్యంగా పిల్లలు, యువకుల తల్లిదండ్రులు కూడా సామాజిక బాధ్యత వహించాలన్నారు. ఒక ఇంటి యజమాని రహదారి ప్రమాదంలో మరణించినట్లయితే ఆ కుటుంబం ఆర్థికంగా చిన్నాభిన్నమై నానా అవస్థలు పడాల్సి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరు కూడా రహదారి నియమాల పై కనీస అవగాహన పెంచుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ కచ్చితంగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు కారకులు కావొద్దన్నారు. తీరు మారకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల కాలంలో జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్య ఎక్కువవుతోందని దీనికి ముఖ్య కారణం చాలా మంది మద్యం తాగి వాహనాలు నడపడం, మైనర్ల డ్రైవింగ్ తో ప్రమాదాల బారిన పడుతున్నారు. వేసవి సెలవులు రానునుండడంతో యువకులు , మైనర్లు బైక్లతో ర్యాష్ డ్రైవింగ్ చేయడం, రహదారులు ఖాళీగా ఉన్నయని వాయు వేగంతో వెళ్తుండడంతో ప్రమాదాలు జరుగుతాయన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం తల్లిదండ్రులు మానుకోవాలన్నారు. అవగాహన లేకుండా వాహనాలను నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతుంటాయన్నారు. దీని వల్ల ఇతరులు సైతం ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. మార్చి 22 వ తేది నుండి మార్చి 28 వరకు ఒక వారంలో పోలీసులు తీసుకున్న చర్యల గురించి జిల్లా ఎస్పీ వివరాలు వెల్లడించారు. రోడ్డు ప్రమాదాల కేసులు 12 నమోదు అయినాయి. 5 మంది మృతి చెందారు. 11 మంది గాయాల పాలయ్యారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 159 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసి, కోర్టుకి హాజరు పరిచారు.

## జిల్లాలో తాగునీటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకోవాలి

- అన్నిగ్రామాలు తిరిగి తాగునీటి సమస్యలను పరిష్కరించాలి
- రెండు రోజుల్లో తాగునీటి సమస్య పరిష్కారంపై నివేదికను పంపించాలి
- జిల్లా, డివిజన్ స్థాయిలో తాగునీటి సమస్య కు సంబంధించి కంట్రోల్ రూం లు ఏర్పాటు చేయాలి
- ఉపాధి హామీ కింద నీటి సంరక్షణ పనులను త్వరితగతిన పూర్తి చేయండి
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, మార్చి 29మనం న్యూస్: జిల్లాలో తాగునీటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అన్ని గ్రామాలు తిరిగి, తాగునీటి సమస్యలు ఉన్న చోట వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. శనివారం తాగునీటి సమస్యల పరిష్కారం, ఉపాధి హామీ పనుల పురోగతి, రెవెన్యూ శాఖ లో ఫిర్యాదుల పరిష్కారం అంశాలపై సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు,మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు తాగునీటికి ఎక్కడ ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు,ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. రెండు రోజుల్లో ఈ అంశంపై మండల స్పెషల్ ఆఫీసర్లు ఆయా మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించి ఎక్కడైనా తాగునీటి సమస్య ఉంటే వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. అలాగే వారంలోపు ఎంపీడీవో, ఈవోఆర్డి,మండల స్పెషల్ ఆఫీసర్లు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఆయా మండలాల్లోని అన్ని గ్రామాలను సందర్శించి తాగునీటి లభ్యత అంశాన్ని పరిశీలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..సబ్ కలెక్టర్, ఆర్డీవోలు కూడా ఈ అంశంపై అధికారులతో సమీక్షించాలని, నీటి సమస్య ఉన్న గ్రామాలను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు..పైప్ లైన్ల మరమ్మతులు, లీకేజెస్, డీపనింగ్, పంపుల మరమ్మతుల వంటి పనులను చేపట్టేందుకు గ్రామపంచాయతీ లేదా మండల పరిషత్ లేదా జిల్లా పరిషత్ నిధులను వినియోగించుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. అవసరమైన గ్రామాల్లో ట్రాన్స్పోర్టేషన్ చేయాలని సూచించారు. డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు కంట్రోల్ రూములను ఏర్పాటు చేయాలని, అదే విధంగా జిల్లా స్థాయిలో కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నిఆదేశించారు. గోనెగండ్ల లో నీటి ట్రాన్స్పోర్టేషన్ అవసరం ఉన్నట్లు గుర్తించామని ఆదోని సబ్ కలెక్టర్ తెలుపగా, గోనెగండ్ల మండలంలో పర్యటించి అధికారులతో సమీక్షించాలని కలెక్టర్ మండల స్పెషల్ ఆఫీసర్ ఆదేశించారు.. అదేవిధంగా ఆదోని మున్సిపల్ కమిషనర్, మంత్రాలయం స్పెషల్ ఆఫీసర్, ఆలూరు ఎంపీడీవోలతో ఆయా ప్రాంతాల్లో తాగునీటి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.. గూడూరు మున్సిపాలిటీ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కర్నూలు ఆర్డీవోను ఆదేశించారు.. అలాగే ఆదోని, ఆలూరు లో కూడా నీటి సమస్య లేకుండాచర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను ఆదేశించారు.

## గంజాయి అమ్ముతున్న వ్యక్తుల అరెస్టు



కర్నూల్ మార్చి 29 (మనం న్యూస్ ):నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని షరీన్ నగర్ వాటర్ ట్యాంక్ దగ్గర గంజాయి అమ్ముతున్న వ్యక్తులను అరెస్టు చేసిన నాలుగో పట్టణపోలీసులు. కర్నూలు జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అమ్మడం గాని. రవాణా చేయడం లేదా కొనడం లాంటి కార్యకలాపాలు నిరోధించడంలో భాగంగా శుక్రవారం రాత్రి రాబడిన సమాచారం మేరకు షరీననగర్ లోని పార్క్ నందు గల వాటర్ ట్యాంక్ కింద. చెంచునగర్. పాత కల్లూరు కర్నూలు చెందిన చిగుర్ల చిన్న నరసింహులుచిన్ని. తండ్రి నడిపి రంగస్వామి. రెండో వ్యక్తి. కల్లూరు ఊరు వాకిలికిన. షేక్ ఇస్మాయిల్. స్థానిక కృష్ణానగర్ కు చెందిన కృష్ణ. వీరంతా కలిసి గంజాయిని చిన్నచిన్న పొట్లాలుగా తయారుచేసి అమ్మడానికి చేసే ప్రయత్నంలో ఉండగా నాలుగో పట్టణ సీఐ మధుసూదన్ గౌడ్. ఎస్ఐ గోపీనాథ్. సిబ్బందితోపాటు గెజిటెడ్ అధికారి గురుస్వామి రెడ్డి. ప్రభుత్వ అధికారుల సమక్షంలో వారిపై దాడి చేసి వారి నుండి 2.7ఓజ ల గంజాయిని స్వాధీన పరుచుకొని వారిని శనివారంరిమాండ్ చేయడం జరిగిందని ఇంకా ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారని ఏ ముద్దు సున్ని కూడా తెలిపారు కార్యక్రమంలో ఎస్ఐలు శామీర్ భాష. చంద్రశేఖర్ రెడ్డి. పోలీసు బదులు పాల్గొన్నారు.

**పోలీసువారి హెచ్చరిక.......**

నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ మధుసూదన్ గౌడ్ ప్రజలకు. ముఖ్యంగా యువతకు.తెలియజేయడం ఏమనగా సారా. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి విలువైనటువంటి జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. ఎవరైనా మత్తు పదార్థాలను అమ్మితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చెత్త బుట్టలో

- హామీలు ఎగ్గొట్టే నైజం కాంగ్రెస్ డిఎన్ఏలోనే ఉంది
- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్, మార్చి 29(మనంప్రతినిధి):** ఇచ్చిన మాటపై నిలబడే తత్వం కాంగ్రెస్ డీఎన్ఏ లోనే లేదని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ చెత్తబుట్టలో వేశారని ఆరోపించారు. రాజీవ్ యువ వికాస్' పథకం పెద్ద మోసమని, గారడీ అంకెలతో మళ్లీ మోసం చేసిందన్నారు. రూ. 3లక్షల60 వేల కోట్ల బడ్జెట్లో రూ.60వేల కోట్లు కమిషన్ల రూపంలో మాయమవుతున్నాయని ఆరోపించారు. ఎన్నికలకు ముందు డిక్లరేషన్లను ప్రకటిస్తూ అన్ని వర్గాల ఓట్లను దండుకొన్న కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక ఆ డిక్లరేషన్లను చెత్తబుట్టలో పడేసింది. కాంగ్రెస్ పార్టీ ఈ రోజు రైతులను మహిళలను - విద్యార్థులను -నిరుద్యోగులను - యావత్ తెలంగాణ జనులను మోసం చేసింది అన్నారు. గృహజ్యోతి వెలుగులు లేవు,రైతు భరోసా - పైసల్ లేవు,ఇందిరమ్మ ఇండ్లు - ఐదులక్షలు రాలే - ఇంటి జాగా జాడలేదు అని అన్నారు. చేయుత - పింఛన్ పెరిగింది లేదు, యువ వికాసం - నయా మోసం అని తెలిపారు. మహాలక్ష్మీ - పథకం ప్రస్తావనే లేదు, పైసల్ ఎకౌంట్ల పడలేదు అని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బడ్జెట్ నిండా .. మోసాలు.

గత ప్రభుత్వం గారడీ మాటలతో మోసం చేస్తే వీళ్ళు గారడీ అంకెలతో మోసం చేస్తున్నారు అని తెలిపారు.రైతులు ఎదురుచూస్తున్నారు..

17 లక్షల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని, బడ్జెట్()లో ఇందుకు సంబంధించిన ప్రస్తావన లేదన్నారు. 10లక్షల మంది పింఛన్ల() కోసం ఎదురు చూస్తున్నారని గుర్తు చేశారు. విద్యాశాఖకు మంత్రి లేకపోవడం వల్ల విద్యావ్యవస్థ ) కుంటుపడిందని, ఆరోగ్యశాఖకు 8 శాతానికి బదులు 4 శాతం కేటాయించడంతో పేదలు వైద్యానికి దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. బీసీల సంఖ్యను తగ్గించారు.52 శాతం ఉన్న బీసీ)ల సంఖ్యను కులగనణ ద్వారా తగ్గించారని ధన్‌పాల్ విమర్శించారు. రూ. 7 లక్షల కోట్లు బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసిన విషయం స్వయానా సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 16 నెలల కాలంలో రూ. లక్షా 60వేల కోట్లు అప్పు చేసిందని మండిపడ్డారు. మహిళా స్వశక్తికరణ మరియు మహాలక్ష్మి పథకం నిధులు ఎక్కడ? మహిళలని కోటీశ్వరులను చేసేందుకు ప్రభుత్వం ఏమి చేసింది? మహాలక్ష్మి పథకానికి గత బడ్జెట్లో ప్రస్తావన లేదు, తాజా బడ్జెట్లో కూడా ఈ పథకం పక్కకు పెట్టారు అని అన్నారు. అంబేద్కర్ అభయహస్త పథకం నిధులు ఎక్కడ? కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో అంబేద్కర్ అభయహస్తం పేరిట దళితులతో పాటు గిరిజనులకు సైతం రూ.12 లక్షల ఆర్థికసాయాన్ని అందజేస్తామని ప్రకటించిందని, తాజాగా ప్రకటించిన బడ్జెట్ లో దాని ప్రస్తావనే లేదని తెలిపారు. ప్రభుత్వం పింఛన్ పెంపుకు నిధులు ఎక్కడ అని అన్నారు. చేయూత పథకం కింద కాంగ్రెస్ పార్టీ నాలుగు వేలకు పెన్షన్ పెంచుతామన్నారు.

కాంగ్రెస్ పెంచే వాగ్దానాల ప్రకారం 27 వేల కోట్లు అవసరం కానీ 14,861 కోట్లు మాత్రమే కేటాయించింది అన్నారు, కొత్తగా 10 లక్షల పింఛన్దారులకు పెన్షన్ ఎలా అందిస్తారో చెప్పాలని అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మీనారాయణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాళం రాజు, మండల అధ్యక్షులు తారక్ వేణు, గడ్డం రాజు, ఆనందరావు, నాగరాజు, తాజా మాజీ కార్పొరేటర్లు మాస్టర్ శంకర్, బట్టు రాఘవేందర్, కిషోర్ ఇప్పకాయల, శ్రీధర్ పంచరెడ్డి, ఇల్లెందుల ప్రభాకర్, సాయి వర్ధన్, ముత్యాలు, బీజేపీ నాయకులు పుట్ట వీరేందర్, చిన్న కారి నరేష్, మఠం పవన్, భాస్కర్, పవన్ ముండద, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సి ఏస్ ఐ డిగ్రీ కళాశాల ఎన్‌సిసి క్యాడేట్స్‌లకు ఆర్మీ అగ్నివీర్ ఉద్యోగాలు





**నిజామాబాద్, మార్చి 29(మనంన్యూస్):** నిజామాబాద్ నగరంలోని సి.ఎస్.ఐ డిగ్రీ కళాశాల కు చెందిన ఎన్ సి సి క్యాడేట్స్ కే . నితిన్, పి. సాయితేజ బీఎస్సీ మూడవ సంవత్సరం, కే గణేష్ బి ఎ మూడవ సంవత్సరం చదువుతున్నా విద్యార్థులు ఇటీవల ప్రకటించిన ఆర్మీ అగ్నివీర్ ఫలితాలలో విజయం సాధించి ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల ఎన్ సి సి అధికారి కెప్టెన్ ఎం. రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ విద్యార్థులు ఎంపిక పట్ల కళాశాల ప్రిన్సిపాల్ భాగ్య రావు , ఉపాధ్యాయ బృందం క్యాడేట్స్ లకు అభినందనలు తెలియజేశారు. వీరికి ఎన్ సి సి వివిధ రంగాలలో తర్ఫీదు ఇప్పించుటలో అన్ని విధాలుగా సహాయసాకారాలు అందించిన 12 తెలంగాణ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ విష్ణు పి నయ్యర్ కు కళాశాల ప్రిన్సిపల్ భాగ్య రావు ఎన్ సి సి అధికారి కెప్టెన్ రాజేశ్వర్ ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అగ్ని వీర్ ఉద్యోగాలలో ఎన్ సీ సీ క్యాండిడేట్స్ కు 20శాతం రిజర్వేషన్ ఉందని ఎం రాజేశ్వర్ తెలిపారు.

# సీఎం, పీసీసీ ప్రెసిడెంట్ చిత్రపటాలకు పాలాభిషేకం



**భీంగల్, మార్చి 29(మనంన్యూస్):** భీంగల్ మండలంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ గత కొన్ని రోజులుగా దేశ మొత్తంలో బంజర మాతృభాష అయిన గోరుబోలిని భాషను రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్లో చేర్చాలని గత కొన్ని రోజులుగా డాక్టర్ తేజ నాయక్ రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించడం జరిగింది. దానికి అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ శాసనసభలో గోర్ బులి భాషను తీర్మానం చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వాన్ని పంపించడం జరిగింది. నిజాంబాద్ గిరిజన బంజారాల తరఫున మరియు భీంగల్ మండల బంజర తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలపారు. భీంగల్లో డాక్టర్ తేజ వత్ బిలియన్ నాయక్ మరియు రేవంత్ రెడ్డి మరియు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల చిత్రాలకు పాలాభిషేకం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రమేష్ నాయక్ మరియు భీంగల్ మండల లంబాడి హక్కుల పోరాటసమితి అధ్యక్షులు సేవాలాల్ నాయక్ లంబడి హక్కుల పోరాట సమితి బాల్కొండ కాంసెన్సీ ఇంచార్జ్ కే వలి నాయక్ మరియు బంజర సీనియర్ నాయకులు మలవత్ సంగ్య నాయక్ , మండల లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు భూక్య గణేష్ నాయక్ మలావత్ విజేందర్ నాయక్ విజయ్ సంతోష్, తులసిరాం నాయక్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి సమస్యలు రాకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

- కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




**కామారెడ్డి, మార్చి 29 ( మనం ప్రతినిధి ):** ప్రభుత్వ నిర్ణయం మేరకు మహిళా సంఘాలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎక్కువగా కేటాయించడం జరిగిందని, ఎలాంటి సమస్యలు రాకుండా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. 2024-25 యాసంగి సీజన్ లో వరి ధాన్యం కోనుగోళ్ల పై గ్రామ అధ్యక్షులు, సబ్ కమిటీ, సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆకాంక్ష మేరకు మహిళా సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోళ్లకు ఈ యాసంగి సీజన్ లో 183 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, గతంలో జిల్లాలో 27 కేంద్రాల్లో కొనుగోలు చేసిన మహిళా సంఘాలకు ఈ సారి మరో 156 కేంద్రాలు సంఘాలకు అదనంగా 41 శాతం కేటాయించడం జరిగిందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశ్యం తో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నాదని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కోతలు ప్రారంభం అయ్యాయని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి అవసరమైన పరికరాలు క్యాలీపర్స్, టార్పాలిన్, తూకం యంత్రాలు, తేమ కొలిచే యంత్రం, తదితర పరికరాలతో పాటు కేంద్రంలో త్రాగునీరు, వేసవి దృష్ట్యా నీడ ఏర్పాటు, ఓ.ఆర్.ఎస్. పాకెట్స్, తదితర ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సన్న బియ్యం కు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రబీ సీజన్ లో వడగళ్ల వానలు పడే ఆస్కారం ఉంటుందని, టార్పాలిన్ లను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.17 శాతం తేమ ఉన్న వడ్లను కొనుగిలించేసుకోవచ్చని, దొడ్డు, సన్నం వడ్లను విడివిడిగా పెట్టాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం ను ట్యాబ్ ఎంట్రీ చేసి మిల్లులకు తరలించాలని, రైతులకు రెండు రోజుల్లో చెల్లింపులు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల ప్రకారంగా జిల్లాలోని మహిళలకు ఎక్కువ కొనుగోలు కేంద్రాలు కేటాయించడం జరిగిందని, పురుషులతో సమానంగా కొనుగోళ్లు చేయాలని తెలిపారు. అంతకుముందు వడ్లు కొనుగోళ్లు, కొలతలు వంటి అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మురళీ కృష్ణ, మహిళా సంఘాల అధ్యక్షులు, ఏపిఎం.లు, సి.సి.లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయం- అంతర్జాతీయం

# యూఎస్ ఎయిడ్ మూసివేత?

**వాషింగ్టన్,మార్చి 29:** యూఎస్ ఎయిడ్‌లో మిగిలిన ఉద్యోగులను తొలగించి దానిని మూసివేస్తామని కాంగ్రెస్‌కు ట్రంప్ యంత్రాంగం తెలిపింది. ప్రపంచంలో అతిపెద్ద సహాయ సంస్థ అయిన 'అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ'ను మూసివేస్తానని ముందే ప్రకటించిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనీ చేశారు. ఇప్పటికే అందులోని వేలమంది సిబ్బందిని తొలగించిన ట్రంప్ తాజాగా సంస్థలో మిగిలిన అన్ని ఉద్యోగాలను తొలగిస్తామని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న యూఏఎస్ ఎయిడ్ మిషన్లను మూసివేస్తామని ప్రకటించారు. కాగా వినాశకరమైన భూకంపం సంభవించిన మయన్మార్‌కు తమ తరఫున సహాయం అందిస్తామని అన్నారు. మయన్మార్‌కు సహాయక సామగ్రి అందజేస్తామని ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలోనే ఈ నిర్ణయాన్ని వెలువరించారు.

చట్టం ప్రకారం అవసరం లేని అన్ని పదవులను జులై, సెప్టెంబర్లలో తొలగిస్తామని ఏజెన్సీ ఉద్యోగులకు మెయిల్స్ అందాయని అధికారిక వర్గాలు పేర్కొన్నట్లు తెలుస్తోంది. దాదాపు 120 దేశాలకు మానవతా దృక్పథంతో




సహాయం చేయడానికీ, ఆ దేశాల అభివృద్ధికీ, భద్రతకూ నిధులు సమకూర్చడానికీ యూఎస్‌ఎయిడ్‌ను నెలకొల్పారు. ఆయా దేశాలకు ఈ సంస్థ వందల కోట్ల డాలర్లను సహాయంగా అందిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 60 సంవత్సరాలకు పైగా సేవలందించి ఎంతోమంది ప్రాణాలను కాపాడిన ఏజెన్సీని మూసివేస్తే ఎన్నో దేశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని మానవతా సహాయ నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

యూఎస్ ఎయిడ్‌లోని 83శాతం కార్యక్రమాలకు అధికారికంగా ముగింపు పలుకుతున్నామని విదేశాంగ మంత్రి మార్క్ రుబియో ఇటీవల పేర్కొన్నారు. ''5200 కాంట్రాక్టులను రద్దు చేశాం. ఇప్పటివరకు వేలాది కోట్ల డాలర్లు ఖర్చు పెట్టినా ఫలితమివ్వకపోగా.. కొన్ని సందర్భాల్లో ప్రతికూల ఫలితాలు ఇచ్చాయి. ఏదేమైనా అమెరికా జాతీయ ప్రయోజనాలే ముఖ్యం. ఈ సంస్కరణల కోసం తీవ్రంగా శ్రమించిన 'డోజ్' సిబ్బందికి ధన్యవాదాలు'' అని ఆయన తెలిపారు.

ప్రపంచవ్యాప్తంగా వేలమంది ఉద్యోగుల తొలగింపు..

యూఎస్ సహా ప్రపంచ దేశాలలో విధులు నిర్వహిస్తున్న వేలమంది యూఎస్ ఎయిడ్ ఉద్యోగులను విధుల నుంచి తొలగించినట్లు ఇప్పటికే ట్రంప్ ప్రకటించారు. త్వరలో మిగిలిన వారందరిపై వేటు పడే అవకాశం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వం చేసే అనవసరపు ఖర్చులను తగ్గించడానికి పనిచేస్తున్న మస్క్ నేతృత్వంలోని డోజ్ ఇప్పటికే అనేకమంది యూఎస్‌ఎయిడ్ ఉద్యోగులపై వేటు వేసిన విషయం తెలిసిందే. తాజాగా తీసుకొన్న ఈ నిర్ణయం మిగిలిన ఉద్యోగుల్లో భయాందోళన కలిగిస్తోంది. అయితే యుఎస్‌ఎయిడ్ ద్వారా వృథా ఖర్చులు ఎక్కువవుతున్నాయని, అది నేరగాళ్ల సంస్థ అని మస్క్ ఇప్పటికే ఆరోపించిన విషయం తెలిసిందే. అందుకే నిధులను ఆపేస్తున్నట్లు ట్రంప్ ప్రభుత్వం ప్రకటించింది.

# స్వచ్ఛందంగా దేశాన్ని వీడండి..

- అమెరికాలోని విదేశీ విద్యార్థులకు మెయిల్స్!

**వాషింగ్టన్,మార్చి 29 :** క్యాంపస్ ఆందోళనల్లో క్రియాశీలంగా వ్యవహరించిన అమెరికాలోని విదేశీ విద్యార్థులకు అక్కడి విదేశాంగ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లిపోవాలంటూ ఈ మెయిల్స్ పంపినట్లు




సమాచారం. కేవలం ఆందోళనల్లో పాల్గొన్నవారికే కాకుండా అక్కడి దృశ్యాలను, జాతి వ్యతిరేక సందేశాలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసిన విద్యార్థులకు కూడా హెచ్చరిక సందేశాలు పంపినట్లు తెలుస్తోంది. ఈ జాబితాలో కొందరు భారతీయ విద్యార్థులు సైతం ఉండే అవకాశముంది. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయంతో అక్కడి విద్యార్థులు ఆన్‌లైన్‌లో యాక్టివ్‌గా ఉండటం వల్ల కలిగే పరిణామాలు, భావ ప్రకటనా స్వేచ్ఛ పరిమితులపై ఆందోళన రేకెత్తుతోంది. జాతి వ్యతిరేక ప్రచారానికి పాల్పడుతున్న వారి సోషల్ మీడియా ఖాతాలను అమెరికా విదేశాంగశాఖ జల్లెడ పడుతోంది. ఒకవేళ అదే నిజమని తేలితే ఆ విద్యార్థులకు అమెరికాలో చదువుకునే వీల్లేకుండా తక్షణమే స్వదేశానికి పంపించే యోచనలో ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఈమేరకు అమెరికా విదేశాంగశాఖ, కాన్సులేట్ అధికారుల సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెలువరించింది. 'బ్యూరో ఆఫ్ కాన్సులర్ అఫైర్స్ వీసా' నుంచి విదేశీ విద్యార్థులకు ఈమెయిల్స్ వెళ్తున్నాయి. ''యునైటెడ్ స్టేట్స్ ఇమిగ్రేషన్, అమెరికా జాతీయచట్టంలోని సెక్షన్ 221(జీ) ప్రకారం.. మీ వీసా రద్దయింది. ఈ మేరకు స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ప్రోగ్రామ్‌కు బాధ్యత వహించే అధికారులకు సమాచారం వెళ్లింది. మీ వీసా రద్దు అంశం గురించి సంబంధిత కళాశాల యాజమాన్యానికి వారు తెలియజేయవచ్చు''అన్నది మెయిల్ సారాంశం. సరైన అనుమతి లేకుండా దేశంలో ఉంటే నిర్బంధించడంతోపాటు భవిష్యత్‌లో వీసా రాకుండా చేస్తామని హెచ్చరిక సందేశాల్లో అమెరికా విదేశాంగశాఖ పేర్కొంది. హెచ్చరిక సందేశాలు వచ్చినవారు.. తమ స్వదేశాలకు వెళ్లేందుకు సీబీపీ హోమ్ యాప్ ఉపయోగించుకోవచ్చని తెలిపింది.

# మోడీ గ్రేట్ ప్రైమ్ మినిస్టర్.. ట్రంప్ ప్రశంసలు

**వాషింగ్టన్, మార్చి 29:** భారత ప్రధాని నరేంద్ర మోడీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసలు కురిపించారు.



నరేంద్ర మోడీని ఉద్దేశిస్తూ.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'మోడీ ఇటీవలే అమెరికాలో పర్యటించారు. ఆయన చాలా తెలివైన వ్యక్తి. మేమిద్దరం మంచి స్నేహితులం. మా మధ్య మంచి చర్చలు జరిగాయి. అవి ఇరుదేశాలకు ఉపయోగకరమైనవిగా భావిస్తున్నానని ట్రంప్ తెలిపారు.

మీకు (భారత ప్రజలను ఉద్దేశిస్తూ..) గొప్ప ప్రధాని ఉన్నారు. ఆ దేశంతో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి. కానీ, ఆ దేశంతో నాకున్న ఏకైక సమస్య సుంకాలు. ప్రపంచంలోనే అత్యధిక టారిఫ్‌లు విధించే దేశాలలో ఇండియా ఒకటి. వారు బహుశా వాటిని గణనీయంగా తగ్గించబోతున్నారని నమ్ముతున్నా. అయితే ఏప్రిల్ 2న వారు మన దిగుమతులపై ఎంత సుంకాలు వసూలుచేస్తే .. నేను వారి నుంచి అంతే వసూలు చేస్తా'అని ట్రంప్ పేర్కొన్నారు.

సుంకాలు, వలసలు, ఇరుదేశాల వ్యూహాత్మక అంశాలపై ప్రధానంగా ఇరువురు నేతలు చర్చలు జరిపారు. ఈసందర్భంగా టారిఫ్‌ల విషయంలో ఎవరికీ మినహాయింపు లేదని మోడీతో స్వయంగా చెప్పినట్లు ట్రంప్ తెలిపారు. ఈసందర్భంగా ఇరు దేశాలకు ఉపయోగకరంగా ఉండేలా.. వాణిజ్య ఒప్పందం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు.

భారత్-యూఎస్ ట్రేడ్ అండ్ టారిఫ్ చర్చల్లో భారత్ ధృఢవైఖరిని ప్రదర్శించింది. కొన్ని వస్తువులపై టారిఫ్ కోతలకు అంగీకరించినప్పటికీ.. దేశ ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యం ఇస్తోంది. సుంకాలు తగ్గించినంత మాత్రాన అమెరికా ఒత్తిడికి లొంగిపోయినట్లు కాదని కేంద్ర ప్రభుత్వ ఉన్నతస్థాయి అధికారి ఇటీవల మీడియాతో పేర్కొన్నారు. వ్యవసాయ ఉత్పత్తులైన వాల్నట్స్, యాపిల్, బాదం వంటి వాటిపై తగ్గింపునకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అయితే, భారత్‌లో వ్యవసాయరంగ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని గోధుమ, మొక్కజొన్న వంటి వాటిపై రాయితీకి అవకాశం లేదన్నారు.

# మాట్లాడటానికి టైమిస్తే రాహుల్ వియత్నాంలో ఉన్నారు: కేంద్ర హోం మంత్రి అమిత్ షా

**ఢిల్లీ, మార్చి 29:** సభలో మాట్లాడేందుకు తనకు సమయం ఇవ్వడం లేదంటూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. సభలో మాట్లాడే సమయంలో ఆయన వియత్నాంలో ఉన్నారని వ్యాఖ్యానించారు. శుక్రవారం 'టైమ్స్ నౌ సమ్మిట్ 2025'లో



అమిత్ షా పాల్గొని పలు అంశాలపై మాట్లాడారు. 'సభలో మాట్లాడటానికి నియమాలు ఉన్నాయనే సంగతి బహుశా ప్రతిపక్ష నాయకుడికి తెలియకపోవచ్చు. సభలను ఇష్టానుసారం నడపలేము. బడ్జెట్‌పై చర్చల్లో మొత్తం సమయంలో 42 శాతం సమయం ఆయనకే ఇచ్చారు. పార్లమెంటులో చర్చ జరుగుతున్నప్పుడు ఆయన వియత్నాంలో ఉన్నారు. తిరిగి వచ్చి మాట్లాడతానని పట్టుబట్టారు. పార్లమెంటు అన్నది వారి పార్టీలా కాకుండా, నిబంధనలకు అనుగుణంగా నడుస్తోంది. వారు సభా నియమాలు, నిబంధనలు పాటించాలి' అని హోం మంత్రి పేర్కొన్నారు. ఇక, దేశంలో ఎమర్జెన్సీ లాంటి పరిస్థితి నెలకొందని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల గురించి రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు షా బదులిస్తూ.. నిజంగా ఎమర్జెన్సీ ఉంటే కాంగ్రెస్ నేతలందరూ జైల్లో ఉండేవారన్నారు. కర్ణాటక ప్రభుత్వం కాంట్రాక్టుల్లో ముస్లింలకు 4 శాతం కోటా ప్రకటించడాన్ని అమిత్ షా తప్పుబట్టారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం హస్తం పార్టీ మతం ప్రాతిపదికన కాంట్రాక్టులు ఇవ్వడం సమంజసం కాదన్నారు. ఈసందర్భంగా తమిళనాడులో జరిగే ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందన్నారు.

# ప్రజాస్వామ్యంపై కేంద్రం చిన్నచూపు : ప్రియాంక గాంధీ

**ఢిల్లీ, మార్చి 29:** పార్లమెంటులో చర్చలను ఏలాగైనా నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ వ్యూహాలు పన్నుతోందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా ఆరోపించారు. పార్లమెంటులో సరైన



చర్చలు జరగకుండా బీజేపీ అడ్డుకుంటోందని ప్రియాంకా గాంధీ విమర్శించారు. చర్చలను ఏలాగైనా నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ వ్యూహాలు పన్నుతోందన్నారు. పార్లమెంటు బయట మీడియాతో మాట్లాడిన ప్రియాంక ప్రజాస్వామ్య ప్రక్రియను కేంద్రం చిన్నచూపు చూస్తోందని దుయ్యబట్టారు. ''గత కొన్ని పార్లమెంటు సమావేశాలను గమనిస్తున్నా... ఏవిధంగానైనా చర్చలను అడ్డుకుకోవడమే వారి విధానంగా కనిపిస్తోంది. ఏదైనా అంశంపై విపక్షాలు నిరసనలు చేయబోయే సమయంలో వారిని రెచ్చగొట్టడం, విపక్ష నేతను మాట్లాడకుండా అడ్డుకోవడం కొనసాగుతోంది'' అని ప్రియాంకా గాంధీ పేర్కొన్నారు. ఎంపీల సాక్షిగా.. పార్లమెంటు కార్యకలాపాలను ప్రజాస్వామ్య ప్రక్రియలో కొనసాగించకుండా కేంద్రం అడ్డుకోవడం విచారకరమన్నారు.

# బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాపై కేసు నమోదు

**ఢాకా, మార్చి 29:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై సీఐడీ కేసు నమోదు చేసింది. యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర పన్నుతున్నారని అభియోగాలు మోపింది. దేశం విడిచి పోయిన బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా మహ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కుట్ర పన్నుతున్నారనే అభియోగంపై హసీనాతోపాటు మరో 72 మందిపై కేసులు నమోదైనట్లు అక్కడి ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ''కుట్ర వ్యవహారంలో షేక్ హసీనాపై ఢాకా మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో కేసు నమోదైంది. కోర్టు ఆదేశాల మేరకు దీనిపై క్రిమినల్ ఇన్వెస్టిగేషన్



డిపార్ట్‌మెంట్ (సీఐడీ) విచారణ ప్రారంభించింది.'' అని పోలీసు ఉన్నతాధికారి ఒకరు మీడియాకు వెల్లడించారు. గతేడాది డిసెంబర్ 19న షేక్ హసీనా ఆన్‌లైన్లో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సీఐడీకి స్పష్టమైన సమాచారం ఉంది. ''జాయ్ బంగ్లా బ్రిగేడ్'' పేరుతో వ్యవస్థను ఏర్పాటుచేసి.. తద్వారా బంగ్లాలో మళ్లీ హసీనా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలన్నది ఆ సమావేశం ముఖ్య ఉద్దేశం. ఈ నేపథ్యంలో ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు హసీనా కుట్ర పన్నుతున్నారంటూ సీఐడీ ఆమెపై కేసు నమోదు చేసింది. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో గతేడాది ఆగస్టు 5న దేశం వీడిన షేక్ హసీనా.. భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో హసీనాతోపాటు ఆమె మంత్రివర్గంలో ఉన్న నేతలు, సలహాదారులు, సైనికాధికారులపైనా నేరారోపణలు నమోదయ్యాయి. ఈక్రమంలో ఢాకా కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఇప్పటికే షేక్ హసీనాకు అరెస్టు వారెంట్ జారీ చేసింది.

# ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



**మంత్రాలయం, మార్చి 29(మనం న్యూస్):** మండల కేంద్రమైన మంత్రాలయం లో టీడీపీ పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు టీడీపీ మండలాధక్ష్యులు పన్నగా వెంకటేష్ స్వామి , క్లస్టర్ ఎల్లరెడ్డి , బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు అమర్నథ్ రెడ్డి అధ్వర్యంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా రాఘువేంద్ర కూడలిలో ఏర్పాటు చేసిన టీడీపీ జెండా కట్ట పై టీడీపీ పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి , జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం కోసమే స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , యువ నేత విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు నాయకత్వం లో తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చిందన్నారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించికొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, మైనార్టీ జిల్లా కార్యదర్శి వగరూరు అబ్దుల్,చెట్నిపల్లి తిక్కస్వామి గౌడ్, యూనిట్ ఇన్ చార్జి వట్టేప్ప నరసింహులు, ఈరన్న,సున్నం రామకృష్ణ,యస్ సి సెల్ జిల్లా కార్యదర్శి యోబు,చెట్నిపల్లి రవి, మాలపల్లి భీమన్న ఆచారి,సూగురు మాజీ సర్పంచ్ ఈరన్న, సుజ్ఞాన్నాం,నవకోటి నారాయణ పాల్గొన్నారు.

### రేమట గ్రామంలో..



**కర్నూలు, మార్చి 29(మనం న్యూస్):** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డి విష్ణువర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం రేమట గ్రామంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు తరలివచ్చి గ్రామంలో ఉన్న తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు బి యు వెంకటేశ్వర్లు గ్రామ సర్పంచ్ కె పెద్ద వెంకన్న .ఎం రాఘవ రెడ్డి లు మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు ఆనాడు పేద ప్రజల కోసం జీవితాలని వెలుగులోకి తీసుకురావాలని పార్టీ పెట్టారూ అదే స్ఫూర్తితో నారా చంద్రబాబునాయుడు రాష్ట్రం కోసం రాష్ట్ర ప్రజల కోసం ఆయన వయసుకు కూడా లెక్క చేయకుండా అప్పుల్లో కూర్కుపోయిన రాష్ట్రాన్ని ఇప్పుడే గాడిలో పెట్టడానికి ప్రయత్నం చేస్తున్న మా నారా చంద్రబాబునాయుడు గారు ఎన్ని ఇబ్బందులు ఉన్నా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారు.వృద్దులుకు .వితంతువులకు 3000 పెన్షను ఒకేసారి 4000 పెంచిన ఘనత తెలుగుదేశం పార్టీ దే.అలాగే మే నెలలో రైతులకు 20,000 రూ.మరియు విద్యార్థులకు తల్లికి వందనం హామీ నెరవేరబోతుంది. తెలుగుదేశం పార్టీ కృషితో రేమట గ్రామ అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రేమట గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు.గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

### బెరాపురం గ్రామంలో ..



**కర్నూలు మార్చి 29మనం న్యూస్:** ఓర్వకల్లు మండలం బైరాపురం గ్రామంలో 43వ టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బొగ్గుల వెంకటాద్రి మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచం నలుమూలల చాటి చెప్పిన స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగు దేశం పార్టీ 43 వ ఆవిర్బవం సందర్భంగా తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులకు, నాయకులకు, కార్యకర్తలకు తెలుగు దేశం పార్టీ ఆవిర్బవ సందర్భంగా ఎంఎల్‌ఏ గౌరు చనితారెడ్డి గౌరూ వెంకట్ రెడ్డి యువ నేత గౌరు జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం జెండాను ఎగురవేశి శుభాకాంక్షలు తెలియజే శారు టీడీపీ నాయకులు :. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బైరాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండాను బైరాపురం తెలుగుదేశం పార్టీ బూత్ 208 ఇన్చార్జి ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఇందులో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎర్రన్న, పెద్ద ఆంజనేయులు, నడిపి ఆంజనేయులు, చిన్న ఆంజనేయులు, నడిపి హుస్సేనయ్య, శ్రీరాములు, వెంకటేశ్వర్లు,వెంకటేశ్వర్లు,( జాఫర్) లక్ష్మన్న, మద్దిలేటి , రామాంజనేయులు, చరణ్, హరి, రవి,మోహన్, చంద్రుడు, మల్లికార్జున, దానేలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

### గడివేముల మండలంలో..



**గడివేముల, మార్చి 27(మనంన్యూస్):** గడివేముల మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం నాడు 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. మండలంలోని గడివేముల, మంచాలకట్ట, గని, ఎల్కే తండా, ఉండుట్ల, బొల్లవరం, బిలకల గూడూరు, బూజునూరు, గడిగరేవుల, దుర్వేసి తదితర గ్రామాలలో మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొని, జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన దివంగత ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు అని అన్నారు. నందమూరి తారక రామారావు టిడిపి పార్టీని స్థాపించి పేదరిక నిర్మూలనకు పాటుపడ్డారని, బడుగు, బలహీన వర్గాలను రాజకీయంగా ముందుకు తెచ్చారని, కుల, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. పంటలు సాగు చేసుకునేందుకు తెలుగు గంగ, ఎస్ ఆర్ బి సి తదితర సాగునీటి ప్రాజెక్టులను అందించారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ చూపిన ఆదర్శ బాటలో పయనిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం చేసినప్పటి నుంచి తెలుగుదేశంలో పార్టీలో ఉంటూ గడివేము ప్రజలకు అనేక రకాల సేవలు చేసిన మాజీ జడ్పిటిసి సీతారాంరెడ్డిని టిడిపి మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి పూలమాలతో శలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జమాల్ బాషా, నరేందర్ రెడ్డి, దేశం రమణారెడ్డి, సర్పంచ్ రవణమ్మ, మిల్ట్రీ జమాల్ బాషా.పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో టిడిపి జెండాను ఆవిష్కరించారు. గని గ్రామంలో మురళీమోహన్ రెడ్డి, హర్షవర్ధన్, ఎల్కే తండ గ్రామంలో రాజు నాయక్, ఉండుట్ల గ్రామములో సర్పంచ్ గంగాధర్ రెడ్డి, బిలకల గూడూరు గ్రామంలో ఎస్. ఏ రఫీక్, సుదర్శన్ రెడ్డి, జయప్రకాశ్ రెడ్డి, బొల్లవరం గ్రామంలో బత్తుల సుభద్రమ్మ, గడిగరేవుల గ్రామంలో కంది శ్రీనివాసులు, రాచమల్ల శ్రీనివాసులు, తిరుపాడు గ్రామంలో గిరిబాబు, దుర్వేసి గ్రామంలో అంగ జాల కృష్ణ యాదవ్, అంగ జాల శ్రీనివాస్ యాదవ్, పాణ్యం మార్కెట్ యార్డ్ చైర్మన్ అంగజాలగీతా యాదవ్, ద్వారం హైమావతమ్మ, ద్వారం రామసుబ్బారెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎంఎల్ఏ ఆదేశాల మేరకు..



**కర్నూలు మార్చి 29మనం న్యూస్:** తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచం నలుమూలల చాటి చెప్పిన స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగు దేశం పార్టీ 43 వ ఆవిర్బవం సందర్బంగా తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులకు, నాయకులకు, కార్యకర్తలకు తెలుగు దేశం పార్టీ ఆవిర్బవ సందర్భంగా ఎంఎల్‌ఏ గౌరు చనితారెడ్డి, గౌరూ వెంకట్ రెడ్డి, యువ నేత గౌరు జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం జెండాను ఎగురవేశి శుభాకాంక్షలు తెలియజే శారు టీడీపీ నాయకులు శనీవారం ఉదయం7:00 గ. లకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బైరాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండాను బైరాపురం తెలుగుదేశం పార్టీ బూత్ 208 ఇన్చార్జి ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది . ఇందులో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎర్రన్న, పెద్ద ఆంజనేయులు, నడిపి ఆంజనేయులు, చిన్న ఆంజనేయులు, నడిపి హుస్సేనయ్య, శ్రీరాములు, వెంకటేశ్వర్లు,వెంకటేశ్వర్లు,( జాఫర్) లక్ష్మన్న, మద్దిలేటి , రామాంజనేయులు, చరణ్, హరి, రవి,మోహన్, చంద్రుడు, మల్లికార్జున, దానేలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

### మంత్రాలయంలో ..

**మంత్రాలయం , మార్చి 29, మనం న్యూస్ :** మంత్రాలయం టిడిపి పార్టీలో వర్గ విభేదాలకు తావు ఉండకూడదని, అందరూ కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని మంత్రాలయం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎన్ రాఘవేంద్రరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రమైన మంత్రాలయంలో టిడిపి పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా టిడిపి జెండా కట్టపై టిడిపి పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. టిడిపి పార్టీలోవర్గ పోరు లేకుండా , అందరూ కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. రాఘవేంద్ర స్వామి ఆశీస్సులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మంత్రి నారాలోకేష్ సహకారంతో



నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతానన్నారు. టిడిపి పార్టీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్నారు . ప్రజా సంక్షేమ ఒక్క టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చావిడి వెంకటేష్, ఎస్ఎం గోపాల్ రెడ్డి , ఎంపిటిసి బోయ వెంకటేష్ , మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య , రెడ్డి అశోక్ రెడ్డి వరదరాజులు, కమ్మరి నరసింహులు , కే. రాఘువేంద్ర , మాలపల్లి లక్ష్మయ్య, చాపల నాగేష్ , నాలుగు మండలాల టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

### సి.బెళగల్ మండల కేంద్రంలో..



**సి.బెళగల్, మార్చి 29 మనం న్యూస్:** సి.బెళగల్ మండల కేంద్రంలో శనివారం ఎన్టీఆర్ పార్కు నందు ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను కార్యకర్తల మధ్య జండా ఆవిష్కరణ చేపట్టారు అనంతరం పార్టీని ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురించి తెలుగుదేశం సీనియర్ నాయకులు పి భీమన్న మాట్లాడుతూ నందమూరి తారక రామారావు 1982 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి 1983 సంవత్సరంలో జాతీయ పార్టీలను సైతం మట్టికరిపించి కేవలము 9 నెలల వ్యవధిలోనే పార్టీని అధికారంలోనికి తీసుకొని వచ్చినా ఘనత కేవలం స్వర్గీయ నందమూరి తారకరామ రావు గారికి చెందుతుందని ఆయన తెలిపారు కేవలము బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో ఆయన కృషి చేశారని తెలిపారు ఆ కృషి ఇప్పటివరకు 43 సంవత్సరాల కాలంలో ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా పార్టీ ముందుకు వెళుతూ సంక్షేమ పథకాలను బడుగు బలహీన వర్గాలకు అందరికి సమానంగా అందిస్తూ ముందుకు వెళుతుందని ఈ మహోన్నతమైన పార్టీ కార్యక్రమాలను తన భుజస్కందాలపై వేసుకొని ఆంధ్రప్రదేశ్ను దేశంలో ఒక ఉన్నత స్థాయిలో నిలబెట్టి రాష్ట్రానికి వన్నెతెచ్చిన శ్రీ నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని ఆయన తెలిపారు కేంద్రంలో తెలుగు వాళ్ళ ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన మహనీయుడుకి ఎల్లప్పుడూ ప్రతి ఒక్కరు రుణపడాలని అదేవిధంగా ఈ తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడానికి మనమంతా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సి.బెళగల్ గ్రామానికి చెందిన ధనుంజయ ఎమ్మెల్యే ఈరన్న బాలాజీ వెంకటేశు గౌస్ మరియు పోలకల్ గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి చంద్రశేఖర్ తిమ్మప్ప మరియు ఎస్సీ కాలనీ చెందిన బుడ్డన్న మాదన్న నాగరాజు మరియు మండలంలోని పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యుగారంభే జాంబవ జయంతి




**కర్నూలు, మార్చి 29(మనం న్యూస్):** కర్నూలు నగరం వేల్పులగోపాల్ జాంబవ మాట్లాడుతూ కర్నూలు నగరంలో పలు విదులలో అది జాంబవంతుని ముఖ చిత్రంలు ఇవ్వడం యుగారంబే జాంబవ జయంతి ఈసంవత్సరం ఉగాదికి, ఒక ప్రత్యేకత ఉన్నది ఆదిగా సృష్టిలో ఓంకారం నుండి స్వయంభువుడుగా ఉద్బవించిన ఆదిపురుషుడు ఆదిజాంబవ పరబ్రహ్మ యుగమునకు ఆది యుగాది లేక ఉగాది సృష్టిలో మొదటి రోజు ఆదివారం ఆదివారం రోజు ఉగాది రావటం ప్రత్యేకతే మాదిగలు ఆది జాంబవ వంశీయులని మన పూర్వీకులు చెప్పుతూ వచ్చినారు శాస్త్రములు, పురాణములు కూడ చెపుతున్నాయి ఆ దేవ దేవుని జయంతిని యుగాది రోజున ప్రతి ఇంటిలో మనకు అనువుగా ఉన్న ప్రతి గుడిలో జరుపుకుందాము మన మూల పురుషుడు, దేవ దేవుడైన ఆదిజాంబవ పరబ్రహ్మ దీవెనలు పొందుదాము ఇది మన బాధ్యతగా భావించండి జరుపుకుకునే విధానము కుటుంభ సభ్యులు అందరు తలంటు స్నానం చేసి పరమాన్నము బెల్లం బియ్యం పాలు కలిపి వండుకొని కాస్త గిన్నెలో వేసుకొని దేవుని ఫోటో ముందు పెట్టండి కుటుంభ సభ్యులందరు దేవుని ఫోటో ముందు కూర్చొని అగర బత్తీలు వెలిగించండి ఆదిజాంబవ అష్టోత్త శతనామావళి చదవండి. తరువాత కొబ్బరికాయ కొట్టి ఆ నీటిని ఒక గ్లాసులో పట్టండి అందరు దేవునికి దండం పెట్టుకొని కొబ్బరి నీళ్లు తీర్థముగా పరవాన్నము ప్రసాదముగా స్వీకరించాలని మన పూర్వీకులు అభివర్ణించారు కనుక ప్రతి ఒక్కరు మన గ్రామ విదిలలో జరుపుకోవలసిందిగా ఆన్నారు కార్యక్రమంలో పెంచలయ్య నాగేశం సోమన్న మాధవస్వామి మద్దిలేటి సోమన్న రఘురాముడు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



**మంత్రాలయం, మార్చి 29 (మనం న్యూస్):** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని మంత్రాలయం ఎస్సై శివాంజలు డ్రైవర్లకు సూచించారు. శనివారం మండల కేంద్రమైన మంత్రాలయంలోని రాఘువేంద్ర స్వామి ముఖ ద్వారం ముందు ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనాదారుడు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అలాకాకుండా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాఘువేంద్ర స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఆటోలు అడ్డదిడ్డంగా నడపడం వల్ల ఇబ్బందులు పడుతున్నారన్నారు. క్రమ పద్ధతిలో ఆటోలు పెట్టుకొని , భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆటో యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో ఉగాది రంజాన్ వేడుకలు




**కర్నూలు, మార్చి 29(మనం న్యూస్):** విశ్వావసునామ సంవత్సరానికి స్వాగతం పలకనున్న నేపథ్యంలో స్థానిక మాధవ్ నగర్ లోని నారాయణ పాఠశాలలో ప్రిన్సిపాల్ మహమ్మద్ ఆల్తాఫ్ అధ్యక్షతన శనివారం ముందస్తు ఉగాది, రంజాన్ పండగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు క్లస్టర్ ప్రిన్సిపల్ అన్వర్ భాష ముఖ్య అతిథిగా హాజరై ఉగాది, రంజాన్ పండగల విశిష్టతను వివరించారు. ఉగాది రోజు ముఖ్యమైన వంటకం ఉగాది పచ్చడి, అందులోని ఆరు రుచులు మన జీవితంలో ఎదురయ్యే కష్టనష్టాలను సమానంగా స్వీకరించాలని గుర్తు చేస్తాయన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే ' రంజాన్ మాసమని, ఈ నెలను ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారన్నారు. దీక్షలు, దాన ,ధర్మాలు, ఆధ్యాత్మిక సందేశాలతో సాగుతుందని, మహ్మద్ ప్రవక్త సూత్రం ప్రకారం మానవులను కష్టాల నుంచి కాపాడేందుకు ఈ మాసాన్ని సృష్టించినట్లు చరిత్ర చెబుతోందన్నారు. కార్యక్రమంలో ఎ డి వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరి, రాధ పాల్గొన్నారు.

## ‘విశ్వావసు’ ప్రజలందరికీ సుఖ సంతోషాలు పంచాలి

- **పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి రాజేందర్‌రావు**

**హైదరాబాద్, మార్చి 29 (మనంన్యూస్):** ఉగాది నుంచి ప్రారంభమయ్యే శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ప్రజలందరికీ సుఖ సంతోషాలు పంచాలని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వెలిచాల రాజేందర్ రావు ఆకాంక్షించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలంతా సంతోషంగా జరుపుకునేది ఉగాది పండుగని, కొత్త సంవత్సరం అందరి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని పేర్కొ న్నారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పండుగ సమాజంలోని అన్ని వర్గాల ప్రజల్లో శాంతి, శ్రేయస్సు, సామరస్యం, సంతోషాలను పంచుతుందని తెలిపారు. తెలుగు సంవత్సరం ప్రారంభమయ్యే ఈ ఉగాది మనందరికీ ఎంతో ప్రత్యేకమైనదని, ఈ వేడుకను ప్రతి ఒక్కరూ ఆనం దోత్సాహాలతో జరుపుకో వాలని సూచించారు. కొత్త చిగురులు వేసే వసంత రుతువు మొదల య్యేదీ ఈ పర్వదినం నుంచేనని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేయ డం ద్వారా దాని అనుబంధ రంగాలు, వృత్తులు బలపడి, తెలం గాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ సాధించిన ప్రగతి దేశానికే ఆదర్శంగా నిలిచిందని రాజేందర్‌రావు పేర్కొన్నారు.

## పంచాంగ ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి

**నల్లగొండ, న్యూస్ 29 ( మనం న్యూస్):** శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ విశ్వ వసు నామ సంవత్సర అష్టమ వార్షికోత్సవ పంచాంగ ఆవిష్కరణ స్థానిక నల్గొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పంచాంగ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ అధ్యక్షులు సిరి ప్రగడ శ్రీనివాస శర్మ, గౌరవ అధ్యక్షులు పోచంపల్లి రమణారావు, ముఖ్య సలహాదారులు రుద్రాక్ష నరసింహ ఎల్లమ్మ గుడి పూజారి గాదే దామోదర్ తదితరులు పాల్గొని పంచాంగా ఆవిష్కరణ చేయడం జరిగింది.

# ధోని నుంచి మరో మెరుపు

43 ఏళ్ల వయసులో కుర్రాళ్లకు ఏమాత్రం తీసిపోని చురుకుదనం చూపిస్తున్న మహేంద్రసింగ్ ధోని.. మరోసారి తన మార్కు స్టంపింగ్ తో ఐపీఎల్ వీక్షకులను ఆశ్చర్యపరిచాడు. నూర్ బౌలింగ్ లో అతను ఫిల్ సాల్ట్ ను స్టంపింగ్ చేసిన తీరు అసాధారణం. బంతిని ఫ్రంట్ ఫుట్ మీద ఆడేందుకు సాల్ట్ కాలు కొంచెం ముందుకు



కదిపి వెంటనే క్రీజులో పెట్టేశాడు. ఇదంతా రెప్పపాటు వ్యవధిలో జరిగింది. కానీ అంత తక్కువ సమయంలోనే ధోని స్టంపింగ్ చేసేశాడు. సాల్ట్ తాను నాటౌట్ అన్న ధీమాతో నవ్వుతూ కనిపించాడు. కానీ రీప్లే చూశాక ధోని చురుకుదనానికి అందరితో పాటు తానూ షాకై పెవిలియన్ చేరాడు. గత మ్యాచ్ లో ముంబయి బ్యాటర్ సూర్యకుమార్ ను సైతం ధోని అద్భుత రీతిలో స్టంపౌట్ చేసిన సంగతి తెలిసిందే.





## ధోనీ బ్యాటింగ్ ఆర్డర్ లో ముందు వచ్చి ఉంటే... : షేన్ వాట్సన్

IPL-2025



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో జరిగిన మ్యాచ్ లో ధోనీ బ్యాటింగ్ ఆర్డర్ లో ఇంకాస్త ముందు వచ్చి ఉంటే... చెన్నై సూపర్ కింగ్స్ విజయం సాధించి ఉండేదని ఆస్ట్రేలియా మాజీ ఆల్ రౌండర్ షేన్ వాట్సన్ అభిప్రాయపడ్డాడు. ధోనీ బ్యాటింగ్ ను అభిమానులు ఆస్వాదిస్తున్నారని చెప్పాడు. అతడు బ్యాటింగ్ ఆర్డర్ లో మరింత ముందుగా వచ్చి, మరిన్ని పరుగులు చేయాలని వారు కోరుకుంటున్నారన్నాడు. ధోనీ 43 ఏళ్ల వయసులోనూ వికెట్ కీపింగ్ అద్భుతంగా చేస్తున్నాడని షేన్ వాట్సన్ కొనియాడాడు. 'ధోనీ కేవలం 16 బంతుల్లో 30 పరుగులు చేశాడు. అతడు బ్యాటింగ్ ఆర్డర్ లో కాస్త ముందుగా వచ్చి ఉంటే ఇంకా బాగుండేది. నా ఉద్దేశంలో అశ్విన్ కన్నా ముందే క్రీజులోకి వచ్చి ఉండాల్సింది. మరో 15 బంతులు ఇలాగే ఆడి ఉంటే... కచ్చితంగా చెన్నై సూపర్ కింగ్స్ విజేతగా నిలిచి ఉండేది' అని షేన్ వాట్సన్ స్టార్ స్పోర్ట్స్ తో అన్నాడు. చెన్నై సూపర్ కింగ్స్ టీమ్ కాంబినేషన్ కూడా సరిగా లేదన్నాడు. దీపక్ హుడా తన స్థాయికి తగ్గట్లు రాణించలేకపోయాడని అభిప్రాయపడ్డాడు. అలాగే సామ్ కరన్ అయిదో స్థానంలో కాకుండా ఏడో స్థానంలో బ్యాటింగ్ చేస్తే బాగుంటుందని వాట్సన్ సూచించాడు. రాహుల్ త్రిపాఠి ని ఓపెనర్ గా పంపడం మంచి నిర్ణయం కాదన్నాడు. రుతురాజ్ గైక్వాడ్ మంచి నైపుణ్యం ఉన్న ఓపెనర్. కానీ అతడేమో తర్వాత బ్యాటింగ్ కు వచ్చాడని వాట్సన్ అన్నాడు. రుతురాజ్ కూడా హేజిల్వుడ్ బౌలింగ్ లో కొన్ని షాట్లు మరింత మెరుగ్గా ఆడి ఉండాల్సిందన్నాడు. చెన్నై సూపర్ కింగ్స్ టీమ్ ఇదే బ్యాటింగ్ లైనప్ ను కొనసాగిస్తే వారు రానున్న మ్యాచుల్లో కూడా ఇబ్బందుల పాలయ్యే ప్రమాదం ఉందని షేన్ వాట్సన్ హెచ్చరించాడు. శుక్రవారం జరిగిన ఐపీఎల్ మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 50 పరుగుల తేడాతో చెన్నైపై విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన బెంగళూరు 196 పరుగులు చేసింది. ఛేదనలో చెన్నై 146 పరుగులు మాత్రమే చేయగలిగింది.

# చరణ్ 'పెద్ది' గ్లింప్స్ పై లేటెస్ట్ బజ్..

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా జాన్వీ కపూర్ హీరోయిన్ గా దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న భారీ చిత్రం పెద్ది కోసం అందరికీ తెలిసిందే. దీనికి ముందు గేమ్ ఛేంజర్ లాంటి




డిజప్పాయింట్మెంట్ ఉన్నప్పటికీ కూడా ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మరి ఇలా రీసెంట్ గా వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్స్ అదరగొట్టగా ఇపుడు ఈ సినిమా గ్లింప్స్ పై లేటెస్ట్ బజ్ వినిపిస్తోంది. నిజానికి మొన్న చరణ్ పుట్టినరోజు నాడే గ్లింప్స్ కూడా రావాల్సి ఉంది కానీ ఈ గ్లింప్స్ కొన్ని పనులు పూర్తి కానీ నేపథ్యంలో ఆలస్యం అయ్యింది. ఇక ఈ అవైటెడ్ గ్లింప్స్ అయితే ఈ ఉగాది కానుకగా వచ్చే అవకాశాలు ఉన్నట్టుగా ఇపుడు తెలుస్తుంది. కానీ ఇది వచ్చినప్పటికీ అందులోనే సినిమా బిగ్ స్క్రీన్ రిలీజ్ డేట్ ఉంటుందా లేదా అనేది మాత్రం ప్రశ్నార్థకంగా మారింది. రిలీజ్ డేట్ దాదాపు అందులో అనౌన్స్ చేయొచ్చుట. మరి చూడాలి ఇందులో ఎంతవరకు నిజం ఉంది అనేది. ఇక ఈ చిత్రానికి ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. అలాగే వృద్ధి సినిమాస్ నిర్మాణం వహిస్తున్నారు.

**క్రేజీ కాంబినేషన్ కు రామ్ చరణ్ గ్రీన్ సిగ్నల్..?**

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం తన లేటెస్ట్ మూవీ 'పెద్ది' చిత్ర షూటింగ్లో బిజీగా ఉన్నాడు. ఈ సినిమాను దర్శకుడు బుచ్చిబాబు సానా డైరెక్ట్ చేస్తుండటంతో ఈ మూవీపై భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి. ఇక ఈ సినిమాను పాన్ ఇండియా చిత్రంగా మేకర్స్ రూపొందిస్తున్నారు. ఈ సినిమాతో చరణ్ ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర సరికొత్త రికార్డులు క్రియేట్ చేయడం ఖాయమని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.

కాగా, చరణ్ ఈ మధ్యలో ఓ క్రేజీ కాంబినేషన్కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సినీ సర్కిల్స్లో ఓ టాక్ వినిపిస్తోంది. తమిళ హీరో కమ్ డైరెక్టర్ ధనుష్తో చరణ్ చేతులు కలపబోతున్నాడట. సార్, రాయన్ వంటి సినిమాలతో ధనుష్ తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యాడు. ఇక ప్రస్తుతం కుబేర చిత్రంలో ఆయన నటిస్తున్నాడు. ఇక తన దగ్గర ఉన్న ఓ సాలిడ్ కథను చరణ్కు వినిపించాడని.. దీనికి చరణ్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లుగా సినీ సర్కిల్స్లో ఓ బజ్ వినిపిస్తోంది. ఈ కాంబినేషన్ గనక నిజంగా సెట్ అయితే, ఇది టాలీవుడ్తో పాటు కోలీవుడ్లోనూ సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు. మరి నిజంగానే ధనుష్తో చరణ్ సినిమా చేస్తాడా లేదా.. అనేది తెలియాల్సి ఉంది.

## టీ20 వరల్ కప్ 2024 ఆఖరిదని నాకు తెలుసు: రోహిత్



ఏడాది వ్యవధిలో టీమ్ఇండియా రెండు ఐసీసీ ట్రోఫీలను సాధించింది. ఈ రెండు కూడా రోహిత్ శర్మ నాయకత్వంలోనే సాధించడం విశేషం. గతేడాది టీ20 ప్రపంచకప్, ఇటీవల ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీని గెలిచింది. ఈ రెండు టోర్నీల్లో ఒక్క మ్యాచ్ లోనూ టీమ్ఇండియా ఓడిపోకపోవడం విశేషం. అజేయంగా నిలిచి కప్ లను సొంతం చేసుకుంది. గత పొట్టి కప్ తర్వాత టీ20లకు రోహిత్ వీడ్కోలు పలికేసిన సంగతి తెలిసిందే. 2022 టీ20 ప్రపంచకప్ తర్వాత తన మైండ్ సెట్ మారిపోయిందని తాజాగా ఓ వీడియోలో రోహిత్ వ్యాఖ్యానించాడు. ''ఆస్ట్రేలియాలో 2022 టీ20 ప్రపంచకప్ నుంచే మా ప్లానింగ్ మొదలైంది. మేం సెమీస్ లో ఓడిపోయాం. ఇంగ్లండ్ చేతిలో 10 వికెట్ల తేడాతో పరాజయం చవిచూశాం. అక్కడినుంచే.. ఆటగాళ్ల పాత్ర ఏంటనేది స్పష్టతనిచ్చాం. వారినుంచి ఏం ఆశిస్తున్నామనేది చెప్పాం. ఎలా ఆడాలనేది వివరించాం. అందుకోసం ప్లేయర్లకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం. నిర్భయంగా ఆడేందుకు ఛాన్స్ ఇవ్వడంతో అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చారు. మధ్యలో కొన్ని సిరీస్ లను కోల్పోయాం. కానీ, మేం కంగారుపడలేదు. మా ప్రాసెస్ నుంచి దూరంగా వెళ్లలేదు. ఒకవేళ మేం 2023 వన్డే ప్రపంచకప్ ను కూడా నెగ్గి ఉంటే.. ఒక్క ఓటమి లేకుండా మూడు కప్లను సాధించడమనేది చాలా క్రేజీగా ఉండేది. కానీ, అలా జరగలేదు. 23 మ్యాచుల్లో 22 విజయాలు నమోదు చేశాం. బయట నుంచి చాలా బాగుంటుంది. కొన్ని క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నా.. కప్ లను గెలిచిన తర్వాత సంబరాలు చేసుకొనేందుకు మేం పూర్తి అర్హులమే. ఈ మూడు టోర్నీల్లో ఆడిన ప్రతిఒక్కరూ గౌరవం పొందడానికి అర్హత ఉంది. 2024 టీ20 ప్రపంచ కప్ తర్వాత మేం స్వదేశంలో టెస్టు సిరీస్ ను ఓడిపోయాం. అలాగే ఆస్ట్రేలియా చేతిలో బోర్డర్ - గావస్కర్ ట్రోఫీని కోల్పోయాం. కానీ, ఆ రెండు సిరీస్ ల తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ ని ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా దక్కించుకున్నాం. అందుకే, ఈ తొమ్మిది నెలల కాలం జీవితం ఎలా ఉంటుందో చెప్పడానికి అద్భుతమైన ఉదాహరణ'' అని రోహిత్ వెల్లడించాడు.

# ముంబయి ఇండియన్స్ పై గుజరాత్ విజయం

ఐపీఎల్ 2025లో భాగంగా ముంబయి ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ 36 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ 196/8 స్కోరు చేసింది. లక్ష్య ఛేదనలో ముంబయి ఇండియన్స్ 160/6 పరుగులు చేసి ఓటమి పాలైంది. తిలక్ వర్మ (39), సూర్యకుమార్ యాదవ్ () రాణించినా ఓటమి తప్పలేదు.

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 196 పరుగులు



చేసింది. ఓపెనర్ సాయి సుదర్శన్ (63; 41 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సు) అర్ధ శతకంతో ఆకట్టుకున్నాడు. శుభ్మన్ గిల్ (38; 27 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), జోస్ బట్లర్ (39; 24 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. కగిసో రబాడ (7), సాయి కిషోర్ (1) నాటౌట్గా నిలిచారు. ముంబయి బౌలర్లలో హార్దిక్ పాండ్య 2, ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్, ముజీబుర్ రెహమాన్, సత్యనారాయణ రాజు తలో వికెట్ పడగొట్టారు.

# 'కన్నప్ప' మరోసారి వాయిదా!

టాలీవుడ్ లో తెరకెక్కుతున్న ప్రెస్టీజియస్ మైథలాజికల్ చిత్రం 'కన్నప్ప' ఇప్పటికే షూటింగ్ ముగించుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. విష్ణు మంచు హీరోగా నటిస్తున్న ఈ సినిమాను దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ డైరెక్ట్ చేస్తుండగా భారీ తారాగణం ఇందులో నటిస్తున్నారు. ఈ సినిమాను పాన్ ఇండియా చిత్రంగా భారీ బడ్జెట్ తో డా. మోహన్ బాబు ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఇక ఈ సినిమా రిలీజ్ డేట్ గతంలో పలుసార్లు వాయిదా పడి ఈ ఏప్రిల్ 25న గ్రాండ్ రిలీజ్ చేయబోతున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది.

ఇక ఈ సినిమా ప్రమోషన్స్ కూడా చిత్ర




యూనిట్ ప్రారంభించింది. అయితే, ఇప్పుడు అందరికీ షాక్ ఇస్తూ ఈ చిత్ర రిలీజ్ డేట్ ను మరోసారి వాయిదా వేశారు చిత్ర యూనిట్. ఈ సినిమాను అద్భుతమైన వీఎఫ్ఎక్స్ వర్క్ తో తెరకెక్కిస్తున్నామని.. దీని కోసం మరికొన్ని వారాల సమయం పడుతుందని.. మంచి క్వాలిటీతో ఈ సినిమాను ప్రేక్షకులకు అందించాలని తాము కష్టపడుతున్నామని.. అందుకే ఈ సినిమా రిలీజ్ డేట్ వాయిదా వేస్తున్నట్లు విష్ణు మంచు పేర్కొన్నాడు.

ఈ మేరకు ఆయన ఓ అఫీషియల్ నోట్ కూడా రిలీజ్ చేశారు. త్వరలోనే ఈ సినిమాను బెస్ట్ అవుట్ పుట్ తో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని.. త్వరలోనే మరో కొత్త రిలీజ్ డేట్ ను ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఇక ఈ సినిమాలో మోహన్ బాబు, మోహన్ లాల్, శరత్ కుమార్, అక్షయ్ కుమార్, ప్రభాస్, కాజల్ అగర్వాల్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.

# రిలేషన్ షిప్ పై విజయ్ వర్మ వ్యాఖ్యలు





'లస్ట్ స్టోరీస్ 2' తో పరిచయమై.. కొంతకాలానికే ప్రేమలో పడ్డారు తమన్నా, విజయ్ వర్మ. సుమారు రెండేళ్ల పాటు ప్రేమలో ఉన్న వీరిద్దరూ ఇటీవల బ్రేకప్ చెప్పేసుకున్నారని గత కొన్ని రోజులుగా కథనాలు వెలువడుతున్నాయి. ఆన్ లైన్ లో ఈ వార్తలు వైరల్ గా మారిన తరుణంలో తాజాగా నటుడు విజయ్ వర్మ రిలేషన్ షిప్ ను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.రిలేషన్ షిప్ లో ని ప్రతి విషయాన్ని ఆనందించాలని ఆయన అన్నారు. ఒక బంధాన్ని సంతోషంగా మార్చుకొనే సమయంలో ఎలాంటి పరిణామాలు ఎదురైనా వాటిని స్వీకరించాలన్నారు. ''రిలేషన్ షిప్ ను ఒక ఐస్ క్రీమ్ మాదిరిగా ఆద్యంతం ఆస్వాదించాలి. అలా చేసినప్పుడే నువ్వు సంతోషంగా ఉండగలవు. సంతోషం, బాధ, కోపం, చిరాకు.. ఇలా ప్రతి అంశాన్ని నువ్వు స్వీకరించాలి. దానితోపాటు ముందుకుసాగాలి'' అని ఆయన అన్నారు. మరోవైపు, తమన్నా సైతం ఇటీవల ప్రేమ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. నిస్వార్థమైన ప్రేమను తాను నమ్ముతానని అన్నారు. ప్రేమను ఎప్పుడైతే వ్యాపార లావాదేవీగా చూడటం మొదలుపెడతామో అప్పుడే అసలు సమస్యలొస్తాయని ఆమె చెప్పుకొచ్చారు. రిలేషన్ లో ఉన్నప్పుడు కంటే లేనప్పుడే తాను ఆనందంగా ఉన్నానని.. భాగస్వామి ఎంపిక విషయంలో ఒకింత జాగ్రత్తగా ఉండాలంటూ ఒకరకమైన హెచ్చరిక చేశారు. 2023లో విడుదలైన 'లస్ట్ స్టోరీస్ 2' కోసం తొలిసారి కలిసి వర్క్ చేశారు తమన్నా, విజయ్ వర్మ. ఈ సిరీస్ చిత్రీకరణ సమయంలోనే వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. ఇదే విషయాన్ని పలు సందర్భాల్లో ఈ జంట బయటపెట్టింది. రిలేషన్ లో ఉన్నప్పుడు ప్రతి ఫంక్షన్ కు కలిసి హాజరైన ఈ జంట.. ఇటీవల జంటగా ఎక్కడా కనిపించడం లేదు. దీంతో వీరిద్దరూ విడిపోయారని ప్రచారం సాగుతోంది. ఆ వార్తలపై వీరిద్దరూ స్పందించలేదు కానీ, రవీనాటాండన్ ఇంట జరిగిన హోళీ వేడుకలకూ వేర్వేరుగానే వచ్చారు. అంతేకాకుండా ఆమె షేర్ చేసిన ఫొటోల్లో ఆయన కనిపించలేదు. ఆయన పంచుకున్న ఫొటోల్లో తమన్నా జాడే లేదు.



# అల్లు అర్జున్ కొత్త చిత్రం ప్రకటన వచ్చేది ఆరోజే..?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం తన నెక్స్ట్ చిత్రాన్ని దర్శకుడు అట్లీ డైరెక్షన్ లో చేయబోతున్నాడు. ఈ సినిమాకు సంబంధించిన డిస్కషన్స్ ఇప్పటికే పూర్తయ్యాయని.. ఈ సినిమాను త్వరలోనే అఫీషియల్ గా అనౌన్స్ చేస్తారని చిత్ర వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అయితే, ఈ సినిమా అనౌన్స్మెంట్ ఎప్పుడనేదాని పై తాజాగా ఓ డేట్ కూడా ఫిక్స్ అయినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అల్లు అర్జున్ కెరీర్ లో 22వ చిత్రంగా రాబోతున్న ఈ సినిమాను దర్శకుడు అట్లీ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించబోతున్నారు. ఈ క్రమంలో ఈ చిత్రానికి సంబంధించిన అనౌన్స్మెంట్ ను ఏప్రిల్ 8న చేయబోతున్నట్లు సినీ సర్కిల్స్ లో టాక్ వినిపిస్తోంది. అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ అనౌన్స్ మెంట్ ఉంటుందని చిత్ర వర్గాలో టాక్.

ఇక ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ అత్యంత భారీ బడ్జెట్ తో తెరకెక్కిస్తున్నారట. మరి నిజంగానే ఈ సినిమా అనౌన్స్ మెంట్ బన్నీ బర్త్ డే ట్రీట్ గా రానుందా.. అనేది వేచి చూడాలి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No:3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No.23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet Guntur(District) AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939.